తిరుపతి - చిత్తూరు

30 ఏళ్ళ ప్రస్థానం 30 వార్త వార్షికోత్సవం 1996 - 2026

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## కలెక్టరేట్లో ప్రపంచ రేబీస్ దినోత్సవం 2026 ఆవిష్కరణ

తిరుపతి కలెక్టరేట్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :




ప్రపంచ రేబీస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు "ప్రపంచ రేబీస్ దినోత్సవం 2026" పోస్టర్ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వి. బాలకృష్ణ నాయక్ , జిల్లా సర్వేలెన్స్ అధికారి డాక్టర్ పి. జితేంద్ర , ఇతర వైద్యులు , వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కలిసి ఉంటే మరింత బలం అనే నినాదంతో రేబీస్ వ్యాధిపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. కుక్క కాటుకు గురైనప్పుడు వెంటనే తగిన వైద్య సహాయం పొందడం ద్వారా రేబీస్ బారిన పడకుండా ప్రాణాలను కాపాడుకోవచ్చని స్పష్టం చేశారు.

## తిరుపతిలో 304 పోలింగ్ స్టేషన్లు

### 66 వార్డులతో తుది జాబితా : కమిషనర్

తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :



తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో 304 పోలింగ్ స్టేషన్లు, 66 వార్డులతో తుది జాబితా విడుదల చేశామని కమిషనర్ ఎం. జయకృష్ణ తెలిపారు. ప్రభుత్వ అదేశాల మేరకు తిరుపతి నగరపాలక సంస్థ నందు 66 ఎన్నికల వార్డులకు సంబంధించిన 304 పోలింగ్ స్టేషన్స్ లను ఏర్పాటు చేసి సదరు పోలింగ్ స్టేషన్స్ లను కమీషనరు 304 పోలింగ్ స్టేషన్ల తుది జాబితాను తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయము నందు కమిషనర్, తిరుపతి నగరపాలక సంస్థ ప్రచురించడం జరిగిందని తెలిపారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాల నందు జిల్లా కలెక్టర్ కార్యాలయమునకు, తిరుపతి రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయమునకు, నగరము నందు సివిల్ జడ్జ్ కోర్టు, తహసిల్దారు కార్యాలయము, సబ్ రిజిస్టర్ కార్యాలయము, గ్రంథాలయము మరియు పోస్టు ఆఫీసు నందు పరిశీలన నిమిత్తం వుంచడమైనదని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ యం.జయకృష్ణ తెలిపారు.

## నవరాత్రి బ్రహ్మోత్సవాలు మరింత విజయవంతం

### -బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై భక్తుల సంతృప్తి



తిరుమల,సెప్టెంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:

ఇటీవల ముగిసిన శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల అనుభవాలను పరిగణనలోకి తీసుకుని నవరాత్రి బ్రహ్మోత్సవాలను మరింత విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని టిటిడి అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. పద్మావతి అతిథి గృహంలోని సుధర్మ సమావేశ మందిరంలో సోమవారం నవరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆయన టిటిడి జేఈఓప్రభల గోపీనాథ్,సివిఎస్ఓ మురళీకృష్ణ,సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవితో కలిసి సమీక్ష నిర్వహించారు. అధికమాసం కారణంగా రెండు బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయని, సాలకట్ల బ్రహ్మోత్సవాలు పూర్తయిన నేపథ్యంలో కేవలం 17 రోజుల వ్యవధిలో నవరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. గత బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వచ్చిన ఫీడ్బ్యాక్లో అన్నప్రసాదం, విద్యుత్ అలంకరణ, పుష్పాలంకరణతోపాటు పలు విభాగాల్లో 95 నుంచి 98 శాతం వరకు సంతృప్తి వ్యక్తమైనట్లు తెలిపారు. సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యతనిస్తూ దర్శన సమయాలను తగ్గించేందుకు చేపట్టిన చర్యలు మంచి ఫలితాలు ఇచ్చాయని అదనపు ఈఓ తెలిపారు.

## మేయర్ కుర్చీ కోసం పోటా పోటీ!

### - కొత్తగా 'దేశం' తెరపైకి లోకేష్‌రెడ్డి

చిత్తూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల ముహుర్తం ఖరారు కానుండటతో చిత్తూరు మున్సిపల్ కుర్చీ కోసం ఎన్నికల్లో పోటీ చేయడానికి ప్రధాన పార్టీల తరపున పలువురు అభ్యర్థులు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో మేయర్ కుర్చీ రిజర్వేషన్‌పై ఇప్పటికీ స్పష్టత లేకపోయినప్పటికీ అధికార తెలుగుదేశం పార్టీ తరపున మేయర్ అభ్యర్థులుగా పోటీ చేయడానికి ఒకొక్క సామాజిక వర్గం నుండి ఒకరిద్దరు పోటీ చేయడానికి సిద్ధం అవుతున్నారు. మరోవైపు ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున మేయర్ అభ్యర్థులుగా పోటీ చేయడానికి ఒకక్కొ సామాజిక వర్గం నుండి ఆ పార్టీ నేతలు ఒకొక్కరిని సిద్ధం చేస్తున్నారు. అధికార తెలుగుదేశం పార్టీ తరపున మేయర్ అభ్యర్థిగా ఇప్పటి వరకు లేని ఎల్‌బిఐ లోకేష్‌రెడ్డి ప్రస్తుతం తెరపైకి వచ్చారు. మేయర్ కుర్చీ ఓసీ జనరల్‌కు రిజర్వ్ అయితే తెలుగుదేశం పార్టీ మేయర్ అభ్యర్థిగా బరిలో నిలవడానికి లోకేష్‌రెడ్డి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మరోవైపు మేయర్ కుర్చీ ఓసి జనరల్‌కు కేటాయిస్తే తెలుగుదేశం పార్టీ మేయర్ అభ్యర్థిగా తాను బరిలో వుంటానని బలిజ సామాజిక వర్గానికి చెందిన కాజూరు బాలాజీ ఇప్పటికే ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మేయర్ కుర్చీ ఓసీ జనరల్‌కు కేటాయిస్తే తాను సైతం మేయర్ కుర్చీ బరిలో వుంటానని స్పష్టం చేస్తున్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో వైకాపా తరపున కార్పొరేటర్‌గా విజయం సాధించిన కుమారి అముదను మేయర్‌గా ఎంపిక చేయడంలో ఎల్‌బిఐ లోకేష్‌రెడ్డి కీలకపాత్ర వహించారు. రెండున్నర సంవత్సరాల క్రితం రాష్ట్రంలో జరిగి అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి తెలుగుదేశం పార్టీ రావడంతో చిత్తూరులో వైకాపా మేయర్‌గా వున్న కుమారి అముదను తెలుగుదేశం పార్టీలో చేర్పించడానికి లోకేష్‌రెడ్డి కీలకపాత్ర పోషించడంతో పాటు తాను సైతం అప్పటి నుండి తెలుగుదేశం పార్టీలో క్రియాశీలంగా వుంటున్నారు. మరోవైపు మేయర్ కుర్చీ ఓసీ మహిళకు కేటాయిస్తే తెలుగుదేశం మేయర్ అభ్యర్థిగా తాను బరిలో వుండాలని భావించి మాజీ ఎమ్మెల్యే సికె బాబు సతీమణి సికె లావణ్యబాబు ఇప్పటికే ప్రచారం ప్రారంభించారు. మరోవైపు మాజీ మేయర్, ప్రస్తుత చుడా ఛైర్మన్ కఠారి హేమలత సైతం తాను మేయర్‌గా రెండేళ్ళు మాత్రమే బాధ్యతలు నిర్వర్తించానని, మేయర్ కుర్చీ ఈ సారి ఓసి మహిళకు కేటాయించినా తనను మేయర్ అభ్యర్థిగా ఖరారు చేయాలని ఆమె పార్టీ అధిష్టానంను కోరుతున్నారు. ఒక వేళ మేయర్ కుర్చీ బిసీలకు కేటాయిస్తే తనకు అవకాశం ఇవ్వాలని రావూరి ఈశ్వర్‌రావు కోరుతున్నారు. మరోవైపు



కొత్తగా 'దేశం' తెరపై లోకేష్‌రెడ్డి (సిఎం చంద్రబాబుతో లోకేష్‌రెడ్డి(ఫైల్‌ఫోటో)

ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సైతం మేయర్ కుర్చీ ఓసీ జనరల్‌కు కేటాయిస్తే అభ్యర్థిత్వంను బలిజ సామాజిక వర్గానికి చెందిన బలమైన అభ్యర్థిని ఖరారు చేయాలని నిర్ణయించి అన్వేషిస్తున్నారు. మేయర్ అభ్యర్థిగా పోటీ చేయడానికి బలిజ సామాజిక వర్గానికి చెందిన నాయకులు ఎవ్వరు ముందుకు రాకుంటే తన కుటుంబం నుండి అభ్యర్థిని ఖరారు చేయాలని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త ఎంసి విజయానందరెడ్డి భావిస్తున్నట్లు తెలిసింది. మరోవైపు మేయర్ కుర్చీ బిసీలకు కేటాయిస్తే మాజీ డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్‌తో పాటు బిసీ సంక్షేమసంఘ నాయకులు జ్ఞానజగదీష్‌లు పోటీ చేయడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో చిత్తూరు మేయర్ కుర్చీ రిజర్వేషన్ ఏ వర్గానికి ఖరారు అవుతుందో, ప్రధాన పార్టీల తరపున మేయర్ అభ్యర్థులుగా ఎవరెవరు ఎన్నికల బరిలో నిలుస్తారనే విషయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## చంద్రప్రభపై వరసిద్ధుని వైభవం

కాణిపాకం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఉభయదేవేరులతో కలసి వరసిద్ధుడు చంద్రప్రభవాహనంపై కాణిపాకం పురవీధులలో ఊరేగుతూ భక్తులకు అభయహస్తమిచ్చారు. ఆలయంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా స్వామివారికి సోమవారం చంద్రప్రభవాహన సేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం, చినకాంపల్లె, వడ్రాంపల్లె, కొత్తపల్లె, చిగరపల్లె, తిరువణంపల్లె, 44 బొమ్మసముద్రం, అగరంపల్లె, పుణ్యసముద్రం, ఎగువ మారేడుపల్లె, సంతపల్లె, ఉత్తరబ్రాహ్మణపల్లె, కారకాంపల్లె, కాణిపాకం పట్నం, పైపల్లె, సిద్దంపల్లె గ్రామాదుల షెడ్యూల్డ్ కులాల వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. వీరు ఉదయం మంగళ వాయిద్యాల నడుమ వరుస ఉభయం తీసుకురాగా అర్చకస్వాములు స్వామివారి మూలవిరాట్‌కు వేదపండితుల మంత్రోచ్చరణ నడుమ ప్రత్యేక అభిషేకాలను, పూజలను నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే ఉభయదారులు అష్టోత్తర శతకలశాలను ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయంలో స్వామివారికి అభిషేకం నిర్వహించారు. తిరిగి రాత్రి గణనాధుడు ఉభయదేవేరులతో కలసి వేదపండితులు మం త్రోచ్చారణ నడుమ అర్చక స్వాముల పూజలందుకున్న అనంతరం రంగురంగుల విద్యుద్దీపాలు, వివిధ రకాల స్వదేశీ, విదేశీ జాతి పుష్పాలతో దేధీప్యమానంగా అలంకరించిన చంద్రప్రభ వాహనంపై అధిరోహించి మంగళవాయిద్యాల నడుమ కాణిపాకం గ్రామ పురవీధులగుండా ఊరేగుతూ భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ వి.మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్, ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, స్థానా చార్యులు పణిస్వామి,ఏఈఓలు రవీంద్రబాబు, ధనపాల్,ఆలయ సూపరెండెంట్‌లు వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, రవిలతో పాటు ఉత్సవ ఉభయదారులు పాల్గొన్నారు.



తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో అర్జిదారుల నుండి జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, జిల్లా రెవిన్యూ అధికారి జి. నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, శివశంకర్ నాయక్, నాగార్జున, రామాంజణమ్మ లతో కలసి ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి కలెక్టరేట్, ప్రభాతవార్త

## కుమారుడికి విషమిచ్చి తండ్రి ఆత్మహత్య

### - ఇద్దరు మృతి : యాదమరి మండలంలో ఘటన

యాదమరి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



మండలంలోని భూమిరెడ్డిపల్లి పంచాయతీ కొత్తవెంకటాపురం గ్రామంలో కుమారుడికి విషమిచ్చి తండ్రి ఆత్మహత్య చేసుకున్న చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందారు. ఏడేళ్ళ కుమారుడు లోహిత్‌కు విషం ఇచ్చి తండ్రి బాబు(37) ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనలో ఒకేసారి తండ్రి కుమారుడు ఇద్దరు మృతి చెందడంతో భూమిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో తీవ్ర విషాదం నెలకొంది. వివరాలిలా వున్నాయి. వెంకటాపురం గ్రామంకు చెందిన వసంతమ్మకు ఐదు మంది సంతానం. వీరందరికీ వివాహాలు జరుగటంతో ఇతర ప్రాంతాల్లో నివాసాలు వుంటున్నారు. వసంతమ్మ చిన్న కుమారుడు చిట్టిబాబు వెంకటాపురం గ్రామంలో నివాసం వుండగా, పెద్ద కుమారుడు వాసు చిత్తూరులో పని చేసుకుంటూ అక్కడే నివాసం వుంటున్నాడు. అలాగే రెండవ కుమారు బాబు అమర్‌రాజ ఫ్యాక్టరీలో పని చేస్తూ కుమారుడి లోహిత్‌తో పాటు చిత్తూరులో నివాసం వుంటున్నాడు. రెండేళ్ళ క్రితం బాబు కుమార్తె నీళ్ళ సంప్‌లో పడి మృతి చెందడంతో అప్పటి నుండి బాబు తీవ్ర మనస్థాపంలో వుంటున్నాడు. ఈ క్రమంలో బాబు కుమారుడు లోహిత్‌తో కలిసి ఆదివారం చిత్తూరు నుండి వెంకటాపురం గ్రామంకు వచ్చాడు. గ్రామంలోని తన ఇంటి మిద్దెపై కుమారుడు లోహిత్‌తో కలిసి వెళ్ళిన బాబు ఆపై కిందికి దిగలేదు. ఎంత సేపటికి తండ్రి కుమారులు ఇద్దరు మిద్దె మీద నుండి కిందికి దిగకపోవడంతో తల్లి వసంతమ్మ వారిని భోజనం కోసం పిలవడానికి మిద్దె పైకి వెళ్ళింది. అయితే తలుపులు లోపలి వైపు మూసి వుండటం, ఎంత పిలిచినా ఎవ్వరు పలకకపోవడంతో ఆమెకు అనుమానం వచ్చి ఇరుగు పొరుగు వారిని పిలిచింది. ఇరుగు పొరుగు వారు వచ్చి తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్ళి చూడగా తండ్రి బాబు ఫ్యానుకు ఉరి వేసుకుని మృతి చెంది వుండగా, కుమారుడు లోహిత్ కింద మృతి చెంది పడి వున్నాడు. కుమారుడు లోహిత్‌కు విషం ఇచ్చి అతను మృతి చెందిన అనంతరం తండ్రి బాబు జీవితంపై విరక్తి చెంది ఫ్యానుకు ఉరి వేసుకొని మృతి చెందినట్లు తెలుస్తోంది. ఈ మేరకు తల్లి వసంతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలం చేరుకున్న ఎస్ఐ ఈశ్వర్‌యాదవ్ తండ్రి బాబు, అతని కుమారుడు లోహిత్‌ల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ప్రశాంతంగా ముగిసిన

## పోలీస్ కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు

### 13 మంది డైరెక్టర్లు ఏకగ్రీవం



తిరుపతి క్రైమ్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :

పోలీస్ కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు సోమవారం ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశాంతంగా వాతావరణం లో నిర్వహించారు.తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు ఎన్నికల అధికారిగా తిరుపతి కోపరేటివ్ సొసైటీ ఎన్నికలు సజావుగా ముగిసింది. ఈ ప్రక్రియలో భాగంగా ఈనెల 25 నామినేషన్లు నిర్వహించగా 13 మంది డైరెక్టర్ల స్థానంలో 43 మంది నామినేషన్లు దాఖలు చేశారు. అనంతరం 27వ తేదీ నామినేషన్ల ఉపసంహారణ ప్రక్రియ ముగిసింది. సంబంధిత కేటగిరీల అవసరమైన 13 మంది సభ్యులు మినహా మిగిలిన అభ్యర్థులు తమ నామినేషన్లను ముసమరించుకోవడంతో 13 మంది డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లు ఆధ్వర్యంలో సోమవారం ఆఫీస్ బ్యారర్ల అన్ని పదవుల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇందులో భాగంగా అధ్యక్షుడిగా తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు, వైస్ ప్రెసిడెంట్ అదనపు ఎస్పీ శ్రీనివాసులు, సెక్రటరీ ఎ. నిరంజన్, అసిస్టెంట్ సెక్రటరీ హెడ్ కానిస్టేబుల్ సోమశేఖర్ రెడ్డి, డైరెక్టర్లుగా డబ్ల్యూ ఏ ఎస్ ఐ ప్రభావతి, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ కుమార్, ఏ ఆర్ హెచ్ సి శేఖర్, ఏ ఆర్ హెచ్ సి రాజు, టైపిస్ట్ అఫ్జల్, పి సి జగదీష్ నాయక్, పి సి హరి హరన్ , పీసీ ప్రసాద్, డబ్ల్యూ పిసి రెడ్డి రాని అందరికీ తిరుపతి జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు పాఠశాల యాజమాన్య కమిటీల ఎన్నికలు

### 2,364 పాఠశాలల్లో ఎన్నికల సందడి

### పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి - డీఈఓ కె.వి.ఎన్. కుమార్



తిరుపతి విద్య సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీల పునర్వ్యవస్థీకరణ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్. కుమార్ తెలిపారు. సెప్టెంబర్ 29న నిబంధనల మేరకు ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.తిరుపతి జిల్లాలో ప్రభుత్వ యాజమాన్యంలో మొత్తం 2,364 పాఠశాలలు ఉండగా, వాటిలో 1,39,756 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని డీఈఓ తెలిపారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులను ఎన్నుకోనున్నారని చెప్పారు.కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన పాఠశాల యాజమాన్య కమిటీ మార్గదర్శకాలు-2026, సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి. శ్రీనివాసరావు, ఐఏఎస్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు డీఈఓ వివరించారు. ఎన్నికల నిర్వహణకు డిప్యూటీ విద్యాశాఖాధికారులు, సెక్టోరల్ అధికారులు, మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులకు అవసరమైన సూచనలు జారీ చేసినట్లు తెలిపారు.ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కమిటీ సభ్యుల ఎన్నికలు జరుగుతాయని, అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నిక నిర్వహిస్తామని చెప్పారు. 2 గంటలకు నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం, 3 నుంచి 3.30 గంటల వరకు నూతన కమిటీ తొలి సమావేశం జరుగుతుందని తెలిపారు.పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలలో పాఠశాల యాజమాన్య కమిటీల పాత్ర కీలకమని కె.వి.ఎన్. కుమార్ పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఎన్నికల్లో చురుకుగా పాల్గొని పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అధికారులు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని డీఈఓ సూచించారు. ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎలాంటి రాజకీయ ప్రలోభాలకు తలొగ్గకుండా విద్యార్థుల తల్లిదండ్రుల ఓటుతో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.

## విద్యుత్‌షాక్ తగిలి పాడి ఆవులు మృతి

### - రెండులక్షల నష్టం.. తప్పిన పెను ప్రమాదం !!



శాంతిపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని అబకలదొడ్డి పంచాయతీ కోతిగుట్లపల్లి గ్రామంలో సోమవారం ఉదయం విద్యుత్ షాక్ తగలడంతో రెండు పాడి ఆవులు మృత్యువాత పడ్డాయి. ఈసంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా.. కోతిగుట్లపల్లి గ్రామంకు చెందిన రూప తమ వ్యవసాయ పొలం వద్ద షెడ్ ఏర్పాటుచేసుకుని పాడి ఆవులను పెంచుతోంది. సోమవారం ఉదయం ఒక్కసారిగా విద్యుత్ వైరు గ్రౌండ్ కావడంతో ఆవులు మృతి చెందాయని వాపోయింది. తన భర్త కూడా మృతి చెందాడని తాను పాడి ఆవుల ద్వారా జీవనోపాధి పొందేదాన్నని ఆవుల మృతితో రెండు లక్షల నష్టం కలిగినట్లు పేర్కొంది. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరింది. కాగా ఇటీవల గ్రామంలో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేయగా అక్కడనుంచి వైరు తెగి కింద ఉన్న గ్రౌండింగ్ వైరుపై పడడంతో విద్యుత్ సరఫరా కావడంతో ఆవులు మృతి చెందాయని గ్రామస్తులు తెలిపారు. రైతులు పొలాల నుంచి పరుగులు తీశారు. లేకుంటే పెను ప్రమాదం జరిగేదని తెలిపారు.

## టిటిడిచే శ్రీవారి కళ్యాణోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు

### - 3న బేటరాయస్వామి కొండ వద్ద కార్యక్రమం.. అధికారులతో సమీక్ష !!



కుప్పం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని శ్రీ బేటరాయస్వామి కొండ వద్ద అక్టోబర్ 3న టిటిడి అధ్వర్యంలో నిర్వహించే శ్రీవారి కళ్యాణోత్సవం కార్యక్రమంకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్న ం,పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు సూచించారు. సోమవారం స్థానిక కడ సమావేశ మందిరంలో కళ్యాణోత్సవం ఏర్పాట్లపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణోత్సవంకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉండడంతో అవసరమైన వసతులు ముందుగానే ఏర్పాటుచేయాలని ఆదేశించారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ వసతి, వైద్య సేవలు, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి శాఖ తమకు అప్పగించిన బాధ్యతను సమన్వయంతో చేపట్టాలన్నారు. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో చేపడుతున్నఈ కార్యక్రమంకు వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతి లభించేలా చూడడంతో పాటు సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పాటుకు అధికారులు చొరవ చూపాలని సూచించారు. సమావేశంలో సిఎం పిఎ శ్రీకాంత్, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, కడ ఎపిడి శ్రీనివాసులురాజు, ఆర్డీఓ షేక్ మహ్మద్ హుసేన్, కమీషనర్ శ్రీనివాసరావు, తహశీల్దార్ రమేష్‌బాబు, ఎంపిడిఓ రాజేం ద్ర ప్రసాద్, రెస్కోఛైర్మన్ ప్రతాప్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## దళారుల మయం శ్రీకాళహస్తి ఆలయం

### -ఇదేనా సాధించిన ప్రగతి...వైకాపా ధ్వజం

శ్రీకాళహస్తి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

శ్రీకాళహస్తీశ్వ రాలయంలో దళారు దందా పెరిగిందనటం ఆత్మవంచనే అని వైకాపా మాజీ కౌన్సిలర్లు శివమెత్తారు. సోమవారం వైకాపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీకాళహస్తీశ్వరాలయంలో జనసేనకు చెందిన నాయకుడు కొట్టె సాయి ప్రసాద్ ఛైర్మెన్‌గా బాద్యతలు స్వీకరించిన తరువాత పరిపాలన అధ్వాన్నంగా మారిందని అవినీతి, అక్రమాలు యథేచ్ఛగా మారాయని అన్నారు. ఈ సందర్భంగా వైకాపాకు చెందిన మాజీ కౌన్సిలర్లు శరవణకుమార్, సుమతి, కంఠా ఉదయ్‌కుమార్‌లు మాట్లా డుతూ తాము ఆలయానికి సంబంధించిన ఆస్తిని అక్రమంగా ఆక్రమించుకుంటున్నారని ఇఓకు వినతి పత్రం ఇచ్చామన్నారు. ప్రజల పిలుపు మేరకు మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వచ్చారు తప్ప ఆయన పిలవని పేరంటానికి అన్నట్లు రాలేదన్నారు. తాము చేసిన విమర్శలకు సమాధానం చెప్పక తామేదో పవన్‌కళ్యాణ్‌ను విమర్శించినట్లు తప్పుదారి తప్పించి 'తొలు వలుస్తా,తాట తీస్తా' అంటూ జాకపాట్ ఛైర్మెన్ కొట్టె సాయి మాట్లాడితే తాము చూస్తూ ఊరుకోమన్నారు. పదవి వచ్చిన కొత్తలో ఛైర్మెన్ తాను నిజాయితి పరుడనంటూ ఆకస్మిక తనిఖీలు చేసారని మరి నేడు ఏమైందన్నారు.అంతా సర్దుకుందా? అని ప్రశ్నించారు.

#### టిక్కెట్‌కు రూ.4కమిషన్ ఎవరికి తెలియదు?



శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే ప్రదాన ఆదాయ మార్గం రాహుకేతుదోష నివారణ పూజలు. ఈ పూజా టిక్కెట్లపై వేదపం డితుల నుంచి ముక్కుపిండి టిక్కెట్టుకు రూ.4 కమిషన్ తీసుకుంటున్న ఛైర్మెన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. రూ.దర్శనం టిక్కెట్టును రూ.500లకు పెంచి ఆదాయాలు పెరిగాయని గొప్పలు చెప్పుకోవటం మీ దివాలతనానికి నిదర్శనం అన్నారు. పార్టీలో గుర్తింపు కోసం కోట వినూత అడ్డుతొలగించుకోవటానికి ఛైర్మెన్ ఆడిన ఆటలు ఎవరికి తెలియదు? ఎన్నికల ముందు బియ్యపుమ ధుసూధనరెడ్డితో మీ సానిహిత్యం జగమెరుగును అని ధ్వజమెత్తారు.నక్కతోక తొక్కినట్లు కొట్టె సాయికి ఛైర్మెన్ పదవి వరించింది తప్ప బియ్యపు మధుసూధనరెడ్డి తన ఐదేళ్ళ పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయాలు జనానికి తెలుసునన్నారు. తాము చేసిన ఆరోపణలకు సంబంధించి నిరూపించుకో వాలి తప్ప ప్రతి విమర్శలతో ప్రజల్ని తప్పుదారి పట్టించటానికి ప్రయత్నించటం తగదన్నారు.ఒక వార్డుకు నాయకుడు కాదు అసలు శ్రీకాళహస్తీశ్వరాలయ స్వామి ఆలయ ఛైర్మెన్‌గా ఏడాదిగా ఉన్నారు? మీరు ఎవరికైనా తెలుసా? అని ప్రశ్నించారు. 2024 ఎన్నికల్లో నువ్వు ఎవరికి ఓటు వేసావు?తమ హయాంలో దేవస్థానం తరు ఫున చేసిన పనులు తామే చేసినట్లు గొప్పులు చెప్పుకుంటు న్నారు. ఎన్ని ఆలయాలు జీర్ణోద్ధారణ గావించాము.

#### టిక్కెట్ల రోటేషన్ ఎవరికి తెలియదు?

శ్రీకాళహస్తీశ్వరాలయంలో తమ హయాంలో ఉన్న ఉచిత సేవకులే నేడూ ఉన్నారు. మీరు ఇంకా అదనంగా చేర్చుకున్నారని అయితే మీ అనుచరులు రూ.5వేల రాహుకేతుదోష నివారణ పూజా టిక్కెట్లు వివిధ ఫోన్ నెంబర్లతో బుక్ చేసుకొని జేబులో పెట్టుకొని రోటేషన్ చేస్తూ శివయ్య ఆదాయాలకుగండి కొడుతున్నది మీ అనుచరులు కాదా ఛైర్మెన్‌గారూ అంటూ ధ్వజమెత్తారు. ఈ విలేక రుల సమావేశంలో మాజీ ధర్మకర్తల మండలి సభ్యుడు పిఎం చంద్ర,జయకృష్ణారెడ్డి, జీవికె రెడ్డి,సురేష్,నారాయణ పాల్గొన్నారు.

# యువత ఉజ్వల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం భరోసా

## - ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే గురజాల



చిత్తూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

కేంద్రం, రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వాలు యువత భవిష్యత్తుకు భరోసా కల్పిస్తున్నాయని, విద్యార్థులు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఉన్నత చదువులపై దృష్టి సారించాలని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు అన్నారు. అపోలో యూనివర్సిటీలో సోమవారం జరిగిన యువత భవిష్యత్తుకు భరోసా కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల్లో భవిష్యత్తుపై నమ్మకం పెంపొందించడం, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రాజ్యాంగబద్ధంగా వ్యవస్థలను సమర్థవంతంగా నడిపిస్తూ పారదర్శక పాలన అందిస్తున్నామన్నారు. ఎలాంటి అపోహలకు తావులేకుండా నిజాయితీతో ప్రభుత్వ పరిపాలన కొనసాగుతున్నదన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందని, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పథకాల ద్వారా లభించే ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలు అధిరోహించాలన్నారు. పరిశ్రమలతో పాటు విద్యాసంస్థలు సైతం ప్రాంతీయ అభివృద్ధికి కీలకంగా మారుతున్నాయని, అపోలో యూనివర్సిటీ స్థాపనతో మురకంబట్టు ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. ఇది విద్యారంగ ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు. అపోలో యూనివర్సిటీ అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతోందని, భవిష్యత్తులో డీమ్డ్ యూనివర్సిటీగా ఎదగడానికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ నితిన్ ఎం.నాగార్కర్, ప్రో వైస్ ఛాన్సలర్(అకాడెమిక్స్) డాక్టర్ అల్ఫ్రెడ్ జె.అగస్టిన్, రిజిస్ట్రార్ అనిల్‌కుమార్ ఎస్, ఎంఎంఎస్‌ఆర్ డీన్ డాక్టర్ రమ్య రామకృష్ణన్, యూనిట్ హెడ్ ఎస్.బాలాజీతో పాటు వివిధ విభాగాల డీన్లు, ప్రిన్సిపాళ్ళు, అధ్యాపకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం.

## పోలీసు గ్రీవెన్స్‌కు 84 ఫిర్యాదులు



చిత్తూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి జిల్లా పాత పోలీసు కార్యాలయంలో సోమవారం ఎస్పీ తుషార్ డూడి ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రజల నుండి సమస్యలపై 84 అర్జీలు అందాయి. ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎస్పీ తుషార్ డూడిని కలిసి విన్నవించుకున్నారు. ప్రజల నుంచి సమస్యలపై అందిన ఫిర్యాదులను పోలీసు అధికారులు చట్ట ప్రకారం విచారణ నిర్వహించి నిర్దేశించిన గడువులోపు సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఎస్పీ తుషార్ డూడి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తుషార్ డూడితో పాటు నాన్ కేడర్ ఎస్పీ ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు, ఆపరేషన్ ఎఎస్పీ ఎస్.షాను, చిత్తూరు డిఎస్పీ వెంకట నారాయణలు హాజరై ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అత్యధికంగా భూ తగాదాలకు సంబంధించి 25 సమస్యలు అందగా, కుటుంబ తగాదాలు 12, చీటింగ్ 11, డబ్బు తగాదాలు 10, పోలీసు సేవలు 7, ఆస్తి తగాదాలు 8, చిన్న గొడవలు 3, బెదిరింపులు 2, వేధింపులు 2, ఇంటి తగాదాలు 2, బంగారు అభరణాల దొంగతనం, దారి సమస్యలపై ఒకొక్క అర్జీ అందింది.

## సమస్యలకు సత్వర పరిష్కారం

చిత్తూరుహెల్త్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి అందిన సమస్యలను సత్వరం క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ అవినేని ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సోమవారం అసిస్టెంట్ కమీషనర్ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి చిత్తూరు నగర ప్రజల నుండి సమస్యలపై 16 వినతులు అందాయి. ఇందులో ఇంజనీరింగ్ విభాగంకు సంబంధించి 12 సమస్యలు, టిడ్కో ఇళ్ళ నిర్మాణాలపై రెండు, ప్రధాన కార్యాలయం, ప్రజారోగ్య విభాగంలకు సంబంధించి ఒకొక్క సమస్య అందాయి. ఈ కార్యక్రమంలో ఎసిపి నాగేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆర్ఐగా రవిచంద్రన్ బాధ్యతలు స్వీకరణ

గుడిపాల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

మండల తహసిల్దారు కార్యాలయంలో సోమవారం రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌గా జె.రవిచంద్రన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రవిచంద్రన్‌ను పరిపాలన అవసరాల దృష్ట్యా రెవెన్యూ అధికారులు గుడిపాల ఎంఆర్ఐగా డిప్యుటేషన్ వేశారు. ఈ మేరకు రవిచంద్రన్ ఎంఆర్ఐగా బాధ్యతలు స్వీకరించారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన

గుడిపాల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం వెలుగు కార్యాలయంలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. తమిళనాడు రాష్ట్రం రాణిపేటలోని ఫన్ స్కూల్ ఇండియా లిమిటెడ్ బొమ్మల తయారీ పరిశ్రమలో పని చేయడానికి మహిళల కోసం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాను జిజెఎం చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవులు నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. జాబ్ మేళాకు హాజరైన కంపెనీ ప్రతినిధులు అర్హులైన మహిళల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు సుబ్రమణ్యంనాయుడు, నాయకులు సుమతి, లలిత, హేమాద్రినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రేపు జూనియర్ బాలికల కబడ్డీ జట్ల ఎంపిక

చిత్తూరుహెల్త్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

సదుం పోలీస్ క్రీడా మైదానంలో బుధవారం 52వ రాష్ట్ర జూనియర్ అంతర్ జిల్లా కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనే బాలికల జట్టు ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ సంఘ ప్రెసిడెంట్ టి.మమతారెడ్డి తెలిపారు. ఈ క్రీడల్లో ఎంపిక కావడానికి బాలికలు 65 కేజీల లోపు బరువు కలిగి 21 నవంబర్ 2007 తర్వాత పుట్టిన వారై వుండి 20 సంవత్సరాలకు మించికుండా వుండాలన్నారు. అలాగే ఎంపికల్లో పాల్గొనే బాలికలు ఆధార్ కార్డు, పుట్టిన రోజు ధృవపత్రం, 6 పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు తమ వెంట తీసుకురావాలన్నారు. ఎంపికైన క్రీడాకారులు అక్టోబర్ 16 నుండి 18 వరకు రాష్ట్ర స్థాయిలో మార్కాపురం జిల్లా మార్కాపురంలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు.

## ఘనంగా సోమవారోత్సవాలు

రామకుప్పం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



స్థానిక శ్రీ వల్లీదేవసేన సుబ్రమణ్యస్వామి ఆలయంలో సోమవారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఏటా భాద్రపద మాసంలో నిర్వహించే ఈ ఉత్సవాలకు కర్ణాటక, తమిళ నాడు, ఆంధ్ర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. స్థానికంగా ఉన్న శ్రీవెంకటేశ్వ రాలయం, శ్రీ శనీశ్వరాలయం, ఆంజనేయస్వామి ఆలయం, ఓంశక్తి ఆలయం, నక్షత్రవనాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవాన్ని ఊరేగించారు. మొక్కులు కలిగిన భక్తులు వివిధ రకాల కావళ్లతో వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం జరిపారు.

## మల్టీమిల్లెట్ మోరింగా సూప్ పౌడర్ తయారీ

శాంతిపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో మల్టీ మిల్లెట్ మోరింగా సూప్ పౌడర్‌ను ప్రకృతి వ్యవసాయ శాఖ డిపిఎం బాజీబాబు అధ్వర్యంలో రూపొందించారు. మండలంలోని తులసినాయన పల్లి గ్రామంలో న్యూట్రీ ఎంటర్ ప్రైజెస్‌లో వివిధ రకాల చిరుధాన్యాలు, మునగాకుతో కలిపి ఈ సూప్ పౌడర్‌ను రూపొందించారు. ఈసందర్భంగా డిపిఎం మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో ఇరవై గ్రామాల్లో ఆరోగ్యం, పోషణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భిణులు, బాలింతలు, రెండేళ్లలోపు పిల్లలు, బాలికలు, వృద్ధులు, ప్రతి ఒక్కరికీ పోషకాహారం అందేలా అవగాహణ కల్పించడం ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. కాగా మోరింగా సూప్‌ను పలువురు ఆసక్తిగా కొనుగోలు చేశారు. వాణిజ్య విభాగం అధ్యక్షుడు శేఖర్, ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ విధానంలో పన్నుల చెల్లింపు అవకాశం



బైరెడ్డిపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజలు గృహ, నీటి కొళాయి, ఇతర పన్నులను స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో చెల్లించి రసీదు పొందవచ్చని ఎంపిడిఓ ఆన ఒద్‌బాబు తెలిపారు. స్వర్ణ పంచాయతీ పోర్టల్‌లో ఈ వెసులుబాటు ఏర్పాటుచేశారన్నారు. ప్రజలు మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా పోర్టల్‌ను తెరచి సంబంధిత సేవను ఎంచుకుని పన్నులు చెల్లించవచ్చన్నారు. ఈ విధానంలో ప్రజలకు సమయం ఆదా అవుతుందన్నారు. పంచాయతీకి వచ్చే ఆదాయ వసూళ్లలో పారదర్శకత ఉంటుందన్నారు. ఈ విషయంగా ప్రజలకు అవగాహన కల్పించాలని పిడిఓలను ఆదేశించారు.

## విద్యుత్‌తీగల ఎత్తుపెంపు

### - వార్త ప్రభావం



పెద్దపంజాణి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వెనకాల పంట పొలాలపై చేతికందేంత ఎత్తులో ఉన్న 11కేవీ విద్యుత్ తీగలను అధికారులు సోమవారం మార్చారు. ఈ నెల 20వ తేదీ వార్తలో "పొంచిఉన్న పెనుప్రమాదం" అనే కథనం వెలువడిన విషయం విదితమే. దీనిపై స్పందించిన విద్యుత్‌శాఖ అధికారులు 11కేవీ విద్యుత్ తీగలను మరింత ఎత్తుకు పెంచారు. దీంతో స్థానిక రైతులు ప్రభాతవార్తకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆటిజం కేంద్ర భవన నిర్మాణానికి

# ఎంపీ, ఎమ్మెల్యేలు భూమి పూజ

గుడిపాల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక అవసరాలు కల్గిన పిల్లలకు మెరుగైన శిక్షణ ఇవ్వడానికి గుడిపాలలో ఆటిజం కేంద్రంను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు పేర్కొన్నారు. గుడిపాలలో సోమవారం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడుతో కలిసి ఆటిజం భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు మాట్లాడుతూ సర్వశిక్షాభియాన్ కింద రూ.28 లక్షల వ్యయంతో ఆటిజం కేంద్రంను నిర్మిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు నరహరిపేట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఇటీవల క్రీడల్లో రాణించిన విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు చేతుల మీదుగా 10 వేల రూపాయలు అందజేశారు. అలాగే పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శిరీష, తహసిల్దారు శ్రీనివాసులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుబ్రమణ్యంనాయుడు, సింగిల్‌విండో అధ్యక్షులు ప్రతాప్‌నాయుడు, మాజీ ఎంపిపిలు అనిల్ దీపశ్రీ, గోళ్ళ హరి, నాయకులు నాగరాజుయాదవ్, మాజీ జడ్పీటిసీ సుమతి, గోళ్ళ హేమాద్రినాయుడు, ధనసింగ్, బాలసుబ్రమణ్యం, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బాలల న్యాయ చట్టంపై అవగాహన

### - రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ ఛైర్మన్

చిత్తూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరు బాలల న్యాయ చట్టంపై అవగాహన వుండాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ ఛైర్మన్ వేటుకూరి ఎవిఎస్ సూర్య నారాయణరాజు అన్నారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ ఛైర్మన్ వేటుకూరి ఎవిఎస్ సూర్యనారాయణరాజు సోమవారం కమీషన్ సభ్యురాలు కెజివి పద్మలతతో కలిసి గిరింపేట మున్సిపల్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వీరు విద్యార్థుల బాలల హక్కుల గురించి, ప్రభుత్వం అమలు చేస్తున్న బాలల చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగిస్తే జరిగే అనర్ధాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంతో పాటు పాఠశాల రిజిస్టర్లను వీరు తనిఖీ చేశారు. అనంతరం తేనెబండ గంగాకాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంను వారు తనిఖీ చేసి గర్భిణీ, బాలింతలకు పోషణ మాస కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అనంతరం మురకంబట్టులోని మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుతుస్తున్న గురుకుల పాఠశాలను వీరు తనిఖీ చేసి బాలల న్యాయ చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యుటీ డిఇఓ ఇందిర, జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ నిర్మల, జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ సుబ్రమణ్యం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## 72 పోలింగ్ కేంద్రాలు: అధికార ప్రకటన

పలమనేరు. సెప్టెంబర్ 28. ప్రభాతవార్త:

పలమనేరు మున్సిపాల్టీలో 36 వార్డు లు. 72 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు. ఎన్నికల అధికారులు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం ఈ మేరకు జిల్లా కలెక్టర్ అధికారికంగా ప్రకటించారు. రాబోవు సంస్థాగత ఎన్నికల్లో ఈ ప్రకారం వార్డు లు. పోలింగ్ కేంద్రాలు. ఉంటాయి. మున్సిపల్ కార్యాలయం పరిధిలో 8. ఆర్డీఓ కార్యాలయం పరిధిలో 12. తహసీల్దార్ కార్యాలయం పరిధిలో 8. మండల పరిషత్ కార్యాలయం పరిధిలో 8 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు మాట్లాడుతూ పలమనేరు మున్సిపాల్టీలో అన్ని వార్డులు. పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు పారదర్శకంగా సజావుగా శాంతి భద్రతల పరి రక్షణలో జరిగేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలంతా స్వేచాయుతంగా. భయ బ్రాంతులకు గురి కాకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

## రొంపిచెర్ల మండల స్పెషల్ ఆఫీసర్‌గా ఐ.మురళి

రొంపిచెర్ల, సెప్టెంబర్ 28 ప్రభాత వార్త:

రొంపిచెర్ల మండల స్పెషల్ ఆఫీసర్ గా చిత్తూరు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ.మురళి బాధ్యతలు స్వీకరించారు. ఎంపీపీలు, మండల పరిషత్ పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం మండలాల పరిపాలనా వ్యవహారాల పర్యవేక్షణ కోసం ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్ల ను నియమించింది. ఇందులో భాగంగా రొంపిచెర్ల మండలానికి ఐ. మురళి ని స్పెషల్ ఆఫీసర్‌గా నియమించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ఆయన మండల స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. మండల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి రొంపిచెర్ల మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఐ.మురళి అన్నారు.

## కాణిపాకంలో నేడు (మంగళవారం)

పగలు : అభిషేకం .... రాత్రి : యాళివాహనసేవ

ఉభయదారులు : శ్రీ ఎ.నరసింహారెడ్డి అండ్ సన్స్, అగరంపల్లె, శ్రీపి.సుబ్బారెడ్డి అండ్ సన్స్, చినకాంపల్లె, దేవస్థానం వారిచే. స్థానిక ఆస్థాన మండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు: ఉదయం 10 గంటల నుండి అర్ధరాత్రి 1 గంటల వరకు ప్రవచనము, భక్తిరంజని, హరికథలు, కూచిపూడి, భరతనాట్యం, పౌరాణిక నాటక ప్రదర్శనలు, గ్రామోత్సవం ప్రారంభమైనప్పటి నుండి పలు బృందాలచే కోలాటాలు, చెక్కభజనలు, వంటి సాంస్కృతిక కార్యక్రమాలు.

## గణనాథుకి సాంస్కృతిక నీరాజనం

కాణిపాకం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం భక్తుల కాలక్షేపం నిమిత్తం ఏర్పాటు చేసిన పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి. బ్రహ్మోత్సవాల ప్రత్యేక ఉత్సవాల్లో భాగంగా సోమవారం జరిగిన చంద్రప్రభ వాహనసేవ సందర్భంగా స్థానిక ఆస్థాన మండపంలో దేవస్థానం, ఉభయదారుల సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుండి అర్ధరాత్రి 1 గంటల వరకు రాష్ట్రంలోని ప్రముఖ కళాకారులచే ధార్మికోపాన్యాసము, భక్తిరంజని, హరికథలు, కూచిపూడి, భరతనాట్యం, పౌరాణిక నాటకం, వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అలాగే గ్రామోత్సవం సందర్భంగా కోలాటాలు, చెక్కభజనలు ప్రదర్శనలు నిర్వహించారు. ఈకార్యక్రమాలు భక్తులను ఎంతో అకట్టుకున్నాయి.

## విద్యాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

### - ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం

కుప్పం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



ఎస్ఎంసి కమిటీ ఛైర్మన్లు, సభ్యులుగా ఎన్నికయ్యేవారు విద్యాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం సూచించారు. సోమవారం స్థానిక తెదేపా కార్యాలయంలో కుప్పం మండల నాయకులు, కార్యకర్తలో ఎస్ఎంసి ఎన్నికలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సిఎం చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నడుస్తూ విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన విద్య అందించేలా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందన్నారు. ఈనేపథ్యంలో ఎస్ఎంసి ఎన్నికలు సమర్థవంతంగా చేపట్టి పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఇందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం తీసుకోవాలని సూచించారు. సమావేశంలో సిఎం పిఎ శ్రీకాంత్, టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, క్లస్టర్ ఇన్‌చార్జులు హైదర్ వలీ, శ్రీనివాసులు, రాజశేఖర్, కనీసవేతనాలమండలి సభ్యుడు శరవణ, కార్పోరేషన్ డైరెక్టర్లు చెక్కునత్తం మణి, వినోద్‌కుమార్‌మూర్తి, యూనిట్ ఇన్‌చార్జ్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజశ్రేయస్సుకు ఐక్యతతో పనిచేస్తాం



కుప్పం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

కుప్పంలో వాల్మీకి సంఘం ద్వారా సమాజశ్రేయస్సుకు ఐక్యతతో కలసి పనిచేస్తామని సంఘ నేతలు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్యాలెస్ వద్ద వాల్మీకి సంఘం ముఖ్యనేతలు, సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నేతలు మాట్లాడుతూ సంఘ ప్రగతి, భవిష్యత్తు కార్యక్రమాలు తదితరాలపై చర్చించారు. కార్యక్రమంలో సంఘ నేత సురేష్‌బాబు, కౌన్సిలర్ జిమ్‌దాము, సురేష్‌నాయుడు, విభూషణ్, పాండు, నాగభూషణం, రాఘవ, కుపేంద్ర, శివ, రామచంద్ర, ప్రభాకర్, రవీంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించాలి

### - కడ ఎపిడి శ్రీనివాసులురాజు

కుప్పం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



ప్రజల సమస్యలను అధికారులు త్వరగా పరిష్కరించేందుకు చొరవ చూపాలని కడ ఎపిడి శ్రీనివాసులు రాజు ఆదేశించారు. సోమవారం స్థానిక మండల కార్యాలయంలో ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలు వివిధ సమస్యలపై 69వినతిపత్రాలు అందజేశారు. వీటిని స్వీకరించిన ఎపిడి వాటి పరిష్కారంకై సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభతరం అయ్యేలా ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కాగా మొత్తం అర్జీల్లో రెవెన్యూ కు 39, పి4కు 15, మున్సిపల్‌కు 3, పంచాయతీరాజ్ 3, పెన్షన్లకు 2, ఆరోగ్యశాఖ2, డిఆర్‌డిఎ, పోలీసుశాఖ, వ్యవసాయం, ఆర్‌డబ్ల్యుఎస్, ఆర్‌అండ్‌బిలకు ఒక్కో అర్జీ అందాయి. కార్యక్రమంలో కడ తహశీల్దార్ శివయ్య, డిఇలు గురవారెడ్డి, పురుషోత్తం, ఎడి పల్లవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జాషువా..భగత్‌సింగ్ జయంతి



కుప్పం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మున్సిపల్ పరిధి సామగుట్టపల్లి జడ్పీహైస్కూల్‌లో సోమవారం గుర్రం జాషువా, భగత్‌సింగ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారి చిత్రపటాలకు పూజలు చేసి ఘన నివాళులు అర్పించారు. ఇద్దరు మహనీయుల జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు గాలి సురేష్, గిరిజాకుమారి, దీనదయాళ్, విజయనిర్మల, సాయిగిరీష్, రోజారమణి, గాయత్రి పాల్గొన్నారు.

## వైకాపా నుంచి తెదేపాలోకి చేరిక

కుప్పం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



మండలంలోని చెక్కునత్తం పంచాయతీకి చెందిన వైకాపా నేత నాగూర్‌వలీ బాషాతో పాటు పలువురు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ సమక్షంలో వైకాపాను వీడి తెదేపాలోకి చేరారు. ఈసందర్భంగా వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న కృషి, సిఎం నాయకత్వంపై నమ్మకంతో తాము తెదేపాలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, ప్రధాన కార్యదర్శి ధనశేఖర్, కార్పోరేషన్ డైరెక్టర్ మణి, నేతలు శ్రీనివాసులు, విభూషణ్, సంతోష్, మండల యువత అధ్యక్షుడు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి షూటింగ్ బాల్ జట్ల ఎంపిక



రామకుప్పం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

మండలంలోని ఆనిగానూరులోని శ్రీవిద్యావాణి స్కూల్ ఆవరణలో జిల్లా స్థాయి షూటింగ్ బాల్ జట్ల ఎంపిక ట్రయల్స్‌ను సోమవారం జిల్లా ఛైర్మన్ మహేష్ ప్రారంభించారు. సుమారు 300మంది ఈ ట్రయల్స్‌కు హాజరయ్యారు. వీరిలో ఎంపికయ్యే వారు గుంటూరులో జరిగే అంతర్ జిల్లాల పోటీల్లో పాల్గొంటారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ, కరస్పాండెంట్ నరేష్‌బాబు, వైస్‌ఛైర్మన్ పవన్ కళ్యాణ్, కార్యదర్శి వేణు, గోల్డ్ మెడలిస్ట్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

29CTR 3:29CTR 3.qxd 9/28/2026 11:42 PM Page 1



# అవకాశాలను అందిపుచ్చుకోవాలి




తిరుపతి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ పరిధిలోని గృహ విజ్ఞాన శాస్త్ర విభాగం బెంగళూరు విశ్వవిద్యాలయ మైక్రోబయాలజీ బయోటెక్నాలజీ ఫుడ్ టెక్నాలజీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో న్యూట్రిషన్ సొసైటీ ఆఫ్ ఇండియా రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఈ అంతర్జాతీయ సదస్సుకు వియత్నాం, ఈజిప్ట్, రోమ్, థాయిలాండ్ తదితర దేశాల నుండి ప్రముఖ సైంటిస్టులు, విద్యావేత్తలు, ప్రతినిధులు విచ్చేశారు. రెండు రోజుల పాటు సాగే ఈ సదస్సులో దాదాపు 300 మందికి పైగా పరిశోధకులు, విద్యార్థులు తమ పరిశోధనా పత్రాలను సమర్పించనున్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఆవిష్కరణలే దేశాభివృద్ధికి మూలమని వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఉమా వెన్నం హాజరై ప్రసంగించారు. ప్రాధాన్యతలకు అనుగుణంగా విశ్వవిద్యాలయాలలో బహుళశాస్త్రీయ పరిశోధనలను, ఇన్నోవేషన్‌ను నిరంతరం ప్రోత్సహిస్తున్నామని, విద్యార్థుల ఉపాధి నైపుణ్యాలను పెంచడమే లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ విజయ భాస్కర రావు మాట్లాడుతూ పరిశోధనలు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా సమాజానికి మేలు చేసే ఉత్పత్తులు, పేటెంట్లు మరియు సాంకేతిక పరిష్కారాలుగా మారాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ పారిశ్రామిక నిధుల సద్వినియోగంతో విశ్వవిద్యాలయాలుపరిశ్రమల మధ్య అనుసంధానాన్ని పెంచాలని నొక్కి చెప్పారు. డిప్యూటీ సెక్రటరీ లెఫ్టినెంట్ కమాండర్ వినోద్ సింగ్ యాదవ్ (రిటైర్డ్) సాంకేతిక రంగంలో వస్తున్న నూతన పోకడలు పై, థాయిలాండ్ ప్రిన్స్ ఆఫ్ సాంగ్‌క్లా యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ మోంటిరా లీలాక్రియాంగ్‌సక్ దారిద్ర్య నిర్మూలనలో పరిశోధనల పాత్రఖీ అనే అంశాలపై విశేష ప్రసంగాలు చేశారు. ఈ కార్యక్రమంలో బెంగళూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కె.టి. శాంతల ,పద్మావతి వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఉషా, సదస్సు ఛైర్ ప్రొఫెసర్ వి. రజని, గృహ విజ్ఞాన శాస్త్ర విభాగాధిపతి కన్వీనర్ ప్రొఫెసర్ అరుణ, బెంగళూరు యూనివర్సిటీ కన్వీనర్ ప్రొఫెసర్ శ్రీప్రియ, ఇతర విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా మార్గం మూసివేతపై వరుస ఫిర్యాదులు

## - కలెక్టరేట్‌కు చేరిన పద్మావతిపురం వివాదం

తిరుపతి రూరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :



తిరుపతి రూరల్ పద్మావతి పురంలోని ఎస్‌బిఐ లేన్-ఎస్‌టిపిఐ రోడ్ మధ్య ఉన్న ప్రజా మార్గం ఆక్రమణ, మూసివేత వ్యవహారం స్థానికంగా ఉద్రిక్తతకు దారితీసింది. ఇప్పటికే పంచాయతీ కార్యదర్శిని కలిసి వినతిపత్రం అందజేసిన నివాసితులు, సమస్యకు పరిష్కారం లేకపోవడంతో సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్‌ఎస్ కార్యక్రమంలో కలెక్టర్‌ను కలిసి మరోసారి ఫిర్యాదు చేశారు. ఎం.ఆర్. మోహన్ రెడ్డి సమర్పించిన వినతిలో తెలిపిన వివరాల ప్రకారం, ఎస్‌బిఐ లేన్ తూర్పు చివరన మహిళా ప్రాంగణం ప్రహరీ గోడ వెంబడి ఉన్న సుమారు 10 అడుగుల వెడల్పు గల రహదారి, ఎస్‌బిఐ లేన్‌ను ఎస్‌టిపిఐ రోడ్‌తో అనుసంధానిస్తూ ప్రజలకు కీలక మార్గంగా ఉపయోగపడుతోంది. గతంలో నివాసితుల సంఘం జోక్యంతో కనీసం 4 అడుగుల దారిని వదిలి రాకపోకలు సాగించేందుకు అనుమతించినప్పటికీ, ప్రస్తుతం ఆ మార్గాన్ని పూర్తిగా మూసివేసేలా శాశ్వత గోడ నిర్మాణం చేపట్టినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ మార్గం మూసివేతతో వినాయక ఆలయానికి వెళ్లే భక్తులతో పాటు స్థానికులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని నివాసితులు వాపోతున్నారు. సంబంధిత వ్యక్తులు అధికారులపై ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణలూ వినిపిస్తున్నాయి. ప్రజల వినియోగంలో ఉన్న మార్గాన్ని ఆక్రమించి మూసివేయడం చట్టవిరుద్ధమని పేర్కొంటూ, వెంటనే జోక్యం చేసుకుని మార్గాన్ని తిరిగి అందుబాటులోకి తీసుకురావాలని బాధితులు కలెక్టర్‌ను కోరారు. పంచాయతీ స్థాయిలో పరిష్కారం దొరకకపోవడంతో ఇప్పుడు జిల్లా స్థాయిలో చర్యలు తీసుకుంటారా అన్నది ఆసక్తికరంగా మారింది.

# ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకలు

తిరుపతి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



నేను కాదు, నీవు" అనే ఎన్ఎస్ఎస్ నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాల్లో విద్యార్థినులు చురుకుగా పాల్గొంటున్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, అధ్యాపకులు, ప్రోగ్రామ్ అధికారులు విశిష్ట అతిథులు హాజరయ్యారు. డాక్టర్ కె. రుక్మిణి స్వాగతం పలికి విచ్చేసిన ప్రముఖులు, అధ్యాపకులు, ప్రోగ్రామ్ అధికారులు వాలంటీర్లను సాదరంగా ఆహ్వానించారు. కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఐ.వి. లలిత కుమారి సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఎన్ఎస్ఎస్ లక్ష్యాలు, సేవా కార్యక్రమాలు వాలంటీర్ల బాధ్యతలను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి రావు, ప్రొఫెసర్ పి. మల్లికార్జున, పాల్గొన్నారు.

# గుర్రం జాషువా జయంతి

తిరుపతి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో కళాప్రపూర్ణ "గుర్రం జాషువా" జయంతి కార్యక్రమం జరిగింది. "గుర్రం జాషువా" చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తెలుగు అధ్యయన శాఖాధ్యక్షులు ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, తెలుగు శాఖ విద్యార్థులు సి.హెచ్. ప్రవళ్లి రాజరాజేశ్వరి, సి.హెచ్.లక్ష్మీ ప్రసన్న, బి.మోనిక గుర్రం జాషువా కవితలను ఆలపించి అలరించారు.

# బస్టాండ్‌లో పరిశుభ్రత పాటించాలి

తిరుపతి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

:తిరుపతి యాత్రాస్థలంలో ప్రయాణీకుల మరుగుదొడ్లు, త్రాగు నీరు వంటి సౌకర్యాల పరిశుభ్రత పాటించాలని ఆర్టీసి జోన్4 ఈడి ఆర్.ఆర్.కె.కిషోర్ ఆదేశించారు. .అన్ని షాపులలోఎంఆర్‌పి ధరల పట్టిక ప్రదర్శించాలని సూచించారు, షాపుల ఆక్రమణ లేకుండా చూడాలన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ .కిషోర్ సోమవారం తిరుపతి సెంట్రల్ బస్టాండ్ ను తనిఖీ చేసి సెంట్రల్ బస్టాండ్ సుందరీకరణకు సంబంధించి సలహాలు ఇచ్చారు.బస్టాండు నందు చేయవలసిన సివిల్ ఇంజనీరింగ్ పనులు పూర్తి చెయ్యాలని ,ఎలక్ట్రిక్ వైర్లు వేలాడకుండా సరిగ్గా ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. ఈ తనిఖీలో డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ టి.బాలాజీ,డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ పి.విశ్వనాథ్ ,డిప్యూటీ ఈఈ (సివిల్) లక్ష్మీ నారాయణ ,తిరుపతి డిఎం సురేంద్ర కుమార్ , ఎటిఎం(కమర్షియల్) బి.నిర్మల,బస్టాండ్ అసిస్టెంట్ మేనేజర్ కె.సంధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# నవయుగ కవి సామ్రాట్ గుర్రం జాషువా

తిరుపతి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



ఆధునిక తెలుగు కవులలో స్థానం పొందిన కవి సామ్రాట్ కవి గుర్రం జాషువా అని బిజెపి సీనియర్ నాయకులు భాస్కర్, గుండాల గోపీనాథ్ రెడ్డిలు అన్నారు. గుర్రం జాషువా జయంతి వేడుకలను తిరుపతి ప్రధాన తపాలా కార్యాలయం వద్ద నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు . బిజెపి నాయకులు పానగంటి భాస్కర్, గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ సమకాలీన కవిత్వ ఒరవడి భావ కవిత్వ రీతి నుండి పక్కకు జరిగి, సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేసిన మహనీయుడు గుర్రం జాషువా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి కరుణాకర్ రెడ్డి, తొండమునాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, తులసి రామ్ నాయుడు, విజయభాస్కర్, గురునాథ నాయుడు, అత్తూరు గోపి, డీఎంకే గణేష్ రాయల్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పులివర్తి సుధా రెడ్డి జన్మదిన వేడుకలు

చిన్నగొట్టిగల్లు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :

చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి జన్మదిన వేడుకలను భాకరాపేటలో అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు శివకుమార్, సుబ్రహ్మణ్యం, వినోద్, యస్వంత్ రాయల్, మోలాలి, డిష్ మని, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌సి పురం ప్రత్యేక అధికారిగా గంగాభవాని

రామచంద్రాపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

ఆర్‌సి పురం మండల ప్రత్యేక అధికారిగా సోమవారం ఉద్యోగ భాధ్యతలు చేపట్టారు. ఈ నెల 22న మండల ప్రజా పరిషత్ పాలక వర్గం పదవీ కాలం పూర్తి కావడంతో తిరుపతి డిఎల్‌డిఓగా విధులు నిర్వహిస్తున్న గంగాభవానిని మండల ప్రత్యేక అధికారిగా నియమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అంతకుముందు ఎంపిడిఓ పులిరామ్ సింగ్, ఏఓ చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎంపిడిఓలు తేజోవతి, శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది ఆమెను కలసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

# సి.రామాపురంలో ఘనంగా పులివర్తి సుధారెడ్డి జన్మదిన వేడుకలు

రామచంద్రాపురం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

సి.రామాపురంలో ఎంఎల్‌ఏ పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. సి.రామాపురం టిడిపి నాయకులు రామాపురం బస్టాండ్ వద్ద భారీ కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కొట్టే నరశింహారెడ్డి, మునిరామిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, రంజిత్ కుమార్ రెడ్డి, మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాస్మోస్2026లో సత్తా చాటిన ఎమరాల్డ్స్ విద్యార్థులు

## ఆరు విభాగాల్లో ప్రతిభ.. ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సొంతం

తిరుపతి విద్య సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



ప్రతిభకు పట్టం కడుతూ నిర్వహించిన కాస్మోస్2026 పోటీల్లో తిరుపతి ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. వివిధ పోటీ విభాగాల్లో ప్రతిభ కనబరిచి పలు ప్రథమ, తృతీయ స్థానాలను సాధించడంతో పాటు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. కోయంబత్తూరులో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో ఎమరాల్డ్స్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పవర్‌పాయింట్, బిజినెస్ క్విజ్, ఈఆర్‌పీ, యాడ్ గేమ్, షార్ట్ ఫిల్మ్, స్టార్టప్ ఎరీనా తదితర విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. పవర్‌పాయింట్ విభాగంలో అబ్దుల్, కావ్య ప్రథమ స్థానం సాధించగా, ఝుసిర, విష్ణుప్రియ తృతీయ స్థానంలో నిలిచారు. బిజినెస్ క్విజ్‌లో కౌశిక్, జశ్వంత్ ప్రథమ స్థానం సాధించారు. ఈఆర్‌పీ విభాగంలో కౌశిక్, అబ్దుల్ ప్రథమ స్థానం, నవ్య, జశ్వంత్ తృతీయ స్థానం సాధించారు. యాడ్ గేమ్‌లో రాజ్వి, సమీక్ష, యశస్విని, శ్రీవంత్ ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారు. షార్ట్ ఫిల్మ్ విభాగంలో యతీష్, కావ్య ప్రథమ స్థానంలో నిలిచారు. స్టార్టప్ ఎరీనా విభాగంలో విషాల్, భరత్ తృతీయ స్థానం సాధించారు. విద్యార్థులు సాధించిన విజయంపై కళాశాల డైరెక్టర్లు గిరిధర్, విశ్వనాథ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఫలితాలు విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన విద్యతో పాటు వారి సృజనాత్మకత, నైపుణ్యాలకు నిదర్శనమని పేర్కొంటూ విజేతలను, అధ్యాపకులను అభినందించారు. ఈ విజయానికి విద్యార్థులను ప్రోత్సహించిన ఫ్యాకల్టీ సభ్యులు జాషువా, భానుకిరణ్, కోఆర్డినేటర్ గురవయ్యతో పాటు విద్యార్థులను కళాశాల ఉపసంచాలకులు మునిరత్నం అభినందించారు.

# మారథాన్‌లో ఎస్వీజేసీ విద్యార్థికి ద్వితీయ బహుమతి

## రూ.7 వేల నగదు, ప్రశంసాపత్రం అందజేత

తిరుపతి విద్య సెప్టెంబర్ 28 ప్రభాతవార్త




శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థి సి. తిమ్మప్ప మారథాన్ పరుగులో ద్వితీయ బహుమతి సాధించారు. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 26న జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి, తిరుపతి జిల్లా హెచ్ఐవీ-ఎయిడ్స్ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫైవ్‌కే రెడ్ మారథాన్లో ఆయన ఈ ఘనత సాధించారు. పురుషుల విభాగంలో జరిగిన పరుగులో సీనియర్ సీఈసీ విద్యార్థి తిమ్మప్ప ప్రతిభ కనబరిచి రెండో స్థానంలో నిలిచారు. బహుమతిగా రూ.7 వేల నగదు, ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సి. ప్రకాష్ బాబు, అధ్యాపకులు తిమ్మప్పను అభినందించారు. క్రమశిక్షణ, పట్టుదల, శారీరక దృఢత్వంతో సాధించిన ఈ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# భగత్‌సింగ్ నేటి యువతకు స్ఫూర్తి

రేణిగుంట, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:



రేణిగుంట పాంచాలినగర్‌లో షహీద్ భగత్‌సింగ్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఎం నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. 'జోహార్లు భగత్‌సింగ్', 'ఇంక్విలాబ్ జిందాబాద్' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం నేతలు కొండ్రెడ్డి హరినాథ్, సీనియర్ నేత వెంకటరమణ, సెల్వరాజ్ మాట్లాడుతూ.. చిన్న వయసులోనే స్వాతంత్రం, సమానత్వం, సామాజిక న్యాయం కోసం భగత్‌సింగ్ పోరాటాన్ని ఎంచుకున్నారని తెలిపారు. దేశ స్వాతంత్రంతోపాటు దోపిడీ, అసమానతలు లేని సమాజాన్ని ఆయన ఆకాంక్షి ంచారని తెలిపారు. యువతలో ధైర్యం, ప్రశ్నించే తత్వం, శాస్త్రీయ ఆలోచన పెంపొందించాలన్న భగత్‌సింగ్ ఆలోచనలు నేటి జెన్‌జీ యువతకు కూడా స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలను కేవలం జయంతి రోజున స్మరించకుండా సామాజిక సమస్యలపై చైతన్యంతో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం నేతలు ఈశ్వరి, భారతి తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలపై సమాచారం ఉంటే 1972కు ఫోన్ చేయండి

## ఎస్వీజేసీలో విద్యార్థులకు పోలీసుల అవగాహన

తిరుపతి విద్య, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



మాదక ద్రవ్యాల లభ్యత, వినియోగం, రవాణాపై సమాచారం ఉంటే నిశ్శబ్దంగా ఉండకుండా పోలీసులకు తెలియజేయాలని ఈగల్ టీం ఇన్‌స్పెక్టర్ జి. ప్రసాద్ విద్యార్థులకు సూచించారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు సంబంధి చిన సమస్యలు ఉన్నా టోల్‌ఫ్రీ నంబర్ 1972ను సంప్రదించాలని కోరారు. తిరుపతి పోలీస్ శాఖ ఈగల్ టీం ఆధ్వర్యంలో సోమవారం శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ సి. ప్రకాష్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటికి దూరంగా ఉండాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ చెడు వ్యసనాలకు బానిసలైతే భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు. ఈగల్ టీం సభ్యుడు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఆపరేషన్ త్రిశూల్ లో భాగంగా మహిళా భద్రత, రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే విద్యార్థులను చైతన్యపరిచేందుకు కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. ప్రిన్సిపాల్ ప్రకాష్ బాబు మాట్లాడుతూ నిశ్శబ్దం సమస్యకు పరిష్కారం కాదు అనే సందేశంతో మాదక ద్రవ్యాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులతో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఈగల్ టీం సభ్యులు కమల్, గోవిందస్వామి, కామేష్ నాయుడు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# జంతువు కరిస్తే వెంటనే వైద్యం చేయాలి

## పాఠశాల విద్యార్థులకు రేబిస్‌పై అవగాహన

తిరుపతి విద్య, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

కుక్కలు, ఇతర జంతువులు కరిచినప్పుడు నిర్లక్ష ్యం చేయకుండా వెంటనే గాయాన్ని సబ్బు, నీటితో శుభ్రంగా కడిగి వైద్యులను సంప్రదించాలని నిపుణులు సూచించారు. ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా చెర్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం రేబిస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ పరిధిలోని కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్, తిరుపతి వెటర్నరీ పబ్లిక్ హెల్త్ విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. అసోసియేట్ డీన్ డాక్టర్ పి. మాలకొండయ్య ముఖ్య అతిథిగా పాల్గొని రేబిస్ వ్యాధి వ్యాప్తి, నివారణ చర్యలను వివరించారు. జంతువుల కాటు వల్ల రేబిస్ సోకే ప్రమాదం, కాటు తర్వాత తీసుకోవాల్సిన తక్షణ జాగ్రత్తలు, యాంటీ రేబిస్ టీకాల ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వెటర్నరీ పారాసిటాలజీ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. వేణు, వెటర్నరీ పబ్లిక్ హెల్త్

# తిరుపతి డివిజన్

# మా న్యాయమైన సమస్యలు పరిష్కరించండి.!

## వినూత్న రీతిలో విఆర్‌ఏల నిరసన

చంద్రగిరి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



అయ్యా.. అంబేద్కర్ గారూ మేము గ్రామసేవకులు(విఆర్‌ఏలు)గా ఏళ్ళ తరబడి చేస్తున్న సేవలను గుర్తించి మా న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం విఆర్‌ఏలు వినూత్న రీతిలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు వినతి పత్రం అందజేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విఆర్‌ఏల సంఘం మండల అధ్యక్షుడు బుజ్జిబాబు మాట్లాడుతూ మా న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా విఆర్‌ఏలు 13 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన చెందారు. గ్రామ స్థాయిలో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వ్యవహరిస్తూ చాలీ చాలని వేతనంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత మార్కెట్ ధరలను పరిశీలిస్తే తమకు ప్రభుత్వం అందిస్తున్న రూ.10,500/-లు ఏపాటిదో గమనించాలని కోరారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి విఆర్‌ఏలకు పే స్కేల్ అందించాలనీ, అర్హులైన విఆర్‌ఏలకు పదోన్నతి కల్పించాలనీ, నామినీలుగా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ విఆర్‌ఏలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఏల సంఘం మండల ఉపాధ్యక్షురాలు రూపవతి, ట్రెజరర్ మధు, విఆర్‌ఏలు బాల, కోటి, వరప్రసాద్, రమణ, జగన్, శ్రీదేవి, కృష్ణవేణమ్మ, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరి మండల స్పెషల్ ఆఫీసర్‌గా డాక్టర్ ప్రసాద్

చంద్రగిరి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



మండల పరిషత్ పాలక మండలి గడువు ముగియడంతో చంద్రగిరి మండలానికి స్పెషలా ఫీసర్‌గా చిన్నగొట్టిగల్లు వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఏ.ప్రసాద్‌ను నియమించారు. ఈ మేరకు సోమవారం ఆయన చంద్రగిరి మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ దేవిక, ఎంపిడిఓ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శేఖర్ ఆయనకు సాదర స్వాగతం పలికి శుభాకాక్షలు తెలిపారు. అనంతరం స్పెషలాఫీసర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలను భౌగోళికంగా అవగాహన చేసుకుంటానన్నారు. ఆపై ప్రాధాన్యత క్రమంలో మండల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవచూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పులివర్తి సుధా రెడ్డి జన్మదిన వేడుకలు

చంద్రగిరి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



ఎంఎల్‌ఏ పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం టిడిపి చంద్రగిరి పట్టణ అధ్యక్షుడు సక్కూరు ధనంజయ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద భాణాసంచా పేలుళ్ళు, టిడిపి నాయకులు, కార్యకర్తల శుభాకాంక్షల నినాదాల నడుమ ధనంజయ రెడ్డి కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలియుగ వైకుంఠవాసుడు శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో సంపూర్ణ ఆయురారోగ్యాలతో ప్రజాసేవకు మరింతగా అంకితమవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా సేవా సంకల్ప అభియాన్

## 6 నుండి 12 తరగతుల విద్యార్థులకు పోటీలు: ఎంఈఓ

చంద్రగిరి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:



భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్దేశించుకున్న వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా సేవా సంకల్ప అభియాన్ పేరిట సోమవారం విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించినట్లు ఎంఎఈఓ శ్రీవరం లలితకుమారి తెలిపారు. స్థానిక శ్రీ పద్మావతీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎంఎఈఓ శ్రీవరం లలితకుమారి, ఎంఈఓ-2 భాస్కర్‌బాబు సంయుక్త ఆధ్వర్యంలో 6 నుండి 12వ తరగతి వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ పుట్టిన రోజు సెప్టెంబర్ 17న సామాజిక సేవ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. దేశ అభివృద్ధిలో ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం, యువత, మహిళల భాగస్వామ్యం వుండాలనే లక్ష్యంతో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించే విధంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో విద్య, డిజిటల్, అక్షరాస్యత, యువతకు ఉపాధి, ఇన్నోవేటర్లను తయారు చేయడానికి మండల స్థాయిలో పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన వారిని అక్టోబర్ 1న జిల్లా స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు వెంకటరమణ రెడ్డి, శారద, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



# భగత్‌సింగ్‌కు ఘన నివాళులు

రేణిగుంట, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:

స్వాతంత్ర్య సమరయోధుడు షహీద్ భగత్‌సింగ్ జయంతి సందర్భంగా సోమవారం రేణిగుంటలోని ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో సోమవారం ఆయన చిత్రపటానికి సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్‌సింగ్ త్యాగం చిరస్మరణీయమన్నారు. చిన్న వయస్సులోనే దేశభక్తి, ధైర్యం, త్యాగస్ఫూర్తిని ప్రదర్శించి యువతలో జాతీయ భావాలను రగిలించారని తెలిపారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన భగత్‌సింగ్‌ను 1931 మార్చి 23న లాహోర్ జైలులో ఉరికంబానికి ఎక్కారన్నారు ఆయన త్యాగం, ధైర్యం, ఆశయాలు భారతీయ యువతకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. భగత్‌సింగ్ వంటి మహనీయులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జూలియన్ రాజు పేర్కొన్నారు.

# జనావాసాల మధ్య వైన్‌షాపులు తొలగించాలి

రేణిగుంట, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:




జనావాసాలు, పాఠశాలలు, మహిళా కళాశాల, గంగమ్మ ఆలయం, బస్‌స్టాప్‌లకు సమీపంలో ఏర్పాటు చేసిన వైన్‌షాపులను తొలగించాలని ఐద్వా నేతలు డిమాండ్ చేశారు. ఆద్య వైన్స్ (షాప్ నం.53), సర్వేశ్ వైన్స్ (షాప్ నం.52)పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌లో డిఆర్వోకు వినతిపత్రం సమర్పించారు. ఊరి బయట ఉన్న మద్యం దుకాణాలను జనావాసాల మధ్యకు తరలించడం ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని ఆరోపించారు మద్యం దుకాణాల కారణంగా మహిళలు, బాలికలు, విద్యార్థులు, కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుడికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆగ్రహించారు. వైన్‌షాపుల తరలింపునకు స్థానికులు తొమ్మిది రోజులుగా నిరసనలు చేపడుతున్నారని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాతో పాటు వైన్‌షాప్ ఎదుట మహిళలు ఆందోళన నిర్వహించారని చెప్పారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని రెండు దుకాణాలపై తక్షణ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం సమర్పించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కొండ్రెడ్డి ఈశ్వరమ్మ, భారతి, పద్మావతి ఉన్నారు.

## గోమయ ఉత్పత్తులతో మహిళలకు ఉపాధి

### 30 మంది ఎస్సీ మహిళలతో రెండు యూనిట్లు.. ఎస్వీవీయూలో నైపుణ్య శిక్షణ



తిరుపతి విద్య, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

గోమయం ఆధారిత ఉత్పత్తుల తయారీ ద్వారా మహిళలకు ఉపాధి కల్పించే దిశగా శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పాకాల మండలంలోని అడుసుపల్లి, తలారివారిపల్లిలో రెండు గోమయ ఉత్పత్తుల యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో యూనిట్లో 15 మంది చొప్పున మొత్తం 30 మంది ఎస్సీ మహిళలను భాగస్వాములను చేయనున్నారు.గోమయం ఆధారిత ఉత్పత్తుల తయారీ, యంత్రాల వినియోగం, నాణ్యత, మార్కెటింగ్ తదితర అంశాలపై మహిళలకు మూడు రోజుల నైపుణ్య శిక్షణను ఎస్వీవీయూలో నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు కొనసాగనున్న ఈ శిక్షణను విశ్వవిద్యాలయంలోని నిరంతర పశువైద్య విద్య, సమాచార కేంద్రం ఆధ్వర్యంలో ఐకార్-నార్మ్, హైదరాబాద్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్నారు.శిక్షణలో గోమయంతో మార్కెట్కు అనువైన వివిధ ఉత్పత్తులను తయారు చేసే విధానాలను ప్రత్యక్షంగా నేర్పిస్తున్నారు. మాన్యువల్ పద్ధతులతో పాటు యంత్రాల ద్వారా ఉత్పత్తుల తయారీ, ముడిసరుకు ఎంపిక, ప్రాసెసింగ్, నాణ్యత నిర్వహణ, మార్కెటింగ్ అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. శిక్షణ అనంతరం మహిళలు స్వయంగా ఉత్పత్తి ప్రారంభించేలా అవసరమైన యంత్రాలు, పరికరాలను అందించనున్నారు.కార్యక్రమాన్ని ప్రారంభించిన విశ్వవిద్యాలయ ఉపకులపతి డా. వైకుంఠరావు మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధితో ఆగిపోకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదిగి మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని సూచించారు. స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులను ఆదాయ మార్గాలుగా మలుచుకోవాలని అన్నారు. విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డా. బి. శోభామణి మాట్లాడుతూ శిక్షణతో పాటు ఉత్పత్తుల తయారీ, నాణ్యత, మార్కెటింగ్పై పూర్తి అవగాహన కల్పించడమే కార్యక్రమం లక్ష్యమన్నారు.కార్యక్రమ సమన్వయకర్త ప్రొఫెసర్ డా. కె. సుజాత, కో ఆర్డినేటర్లు డా. ఎస్. శ్వేతకాంతి, డా. మంజరి, డా. వరప్రసాద్రెడ్డి, డీఆర్డీఏ ఏపీఎం రామ్మోహన్, అధ్యాపకులు, సిబ్బంది, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## సమస్యలకు సొల్యూషన్.. హ్యాకథాన్లో విద్యార్థుల సత్తా

### శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో ఎస్ఐహెచ్-2026 అంతర్గత పోటీ



తిరుపతి విద్య సెప్టెంబర్ 28 ప్రభాత

ప్రజలు ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను రూపొందించే దిశగా విద్యార్థుల ఆలోచనలకు పదును పెట్టేందుకు శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ (ఎస్ఐహెచ్)-2026 అంతర్గత హ్యాకథాన్ నిర్వహించారు. విద్యార్థి బృందాలు ఎంపిక చేసుకున్న సమస్యలపై సాంకేతిక పరిష్కారాలను ప్రతిపాదిస్తూ ప్రాజెక్టులను రూపొందించి వాటిని జ్యూరీ సభ్యుల ముందు ప్రదర్శించారు.విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టుల్లో సమస్యను గుర్తించిన విధానం, పరిష్కారం ఆచరణ సాధ్యత, సాంకేతికత వినియోగం, వినూత్నత, సామాజిక ప్రయోజనం, భవిష్యత్లో విస్తరించే అవకాశాలను జ్యూరీ సభ్యులు పరిశీలించారు. ప్రాజెక్టుల్లో ఉన్న లోపాలను సూచిస్తూ వాటిని మరింత ఆచరణాత్మకంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులకు సలహాలు ఇచ్చారు. ప్రజలకు నేరుగా ఉపయోగపడే పరిష్కారాలపై దృష్టి పెట్టాలని సూచించారు.కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగ అవకాశాలకే పరిమితం కాకుండా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, ఇంజినీరింగ్, సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారాలు చూపేలా ఆలోచించాలన్నారు. డైరెక్టర్ మన్నెం అరవింద్కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు రూపొందించే సమాజోపయోగ ప్రాజెక్టులకు అవసరమైన సహకారం, స్పాన్సర్షిప్ అందించేందుకు కళాశాల సిద్ధంగా ఉందన్నారు. సమస్యలను గుర్తించి వాటికి ఆచరణాత్మక పరిష్కారాలు రూపొందించే నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపాల్ డా. ఎన్. వాసు సమన్వయం చేశారు. ఎస్ఐహెచ్-2026 అంతర్గత హ్యాకథాన్ కన్వీనర్ జి.వి. కార్తిక్ ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు. పరిశ్రమ నిపుణులు వెంకట అవినాష్ జక్కంపూడి, ఆర్యన్ శివ కృష్ణ కార్తిక్, గిజుపల్లి జగదీష్ జ్యూరీ సభ్యులుగా పాల్గొని విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించారు.కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మన్నెం రామసుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ డా. కె. జయచంద్ర, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ

### స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లకు డీఈఓ సూచన

తిరుపతి విద్య సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి వారి సామర్థ్యాలకు అనుగుణంగా విద్య అందించడంపై స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని డీఈఓ కె.వి.ఎన్. కుమార్ సూచించారు. పద్మావతిపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లకు విధులు, బాధ్యతలపై శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ప్రతి మండలంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి, వారి అవసరాలకు తగిన బోధన అందించాలని అన్నారు. చదువుపై ఆసక్తి పెంచడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.సీడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థులకు విద్యతో పాటు వ్యక్తిగత అభివృద్ధి, సామాజిక అనుసంధానంపై కూడా దృష్టి పెట్టాలని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రేమ, సహనంతో వ్యవహరిస్తూ పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలని కోరారు. విధులను ఉద్యోగ బాధ్యతగా కాకుండా సేవా దృక్పథంతో నిర్వహించాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా ఐఈ కోఆర్డినేటర్ చంద్రశేఖర్రెడ్డి, జిల్లాలోని స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులను ఇంజినీర్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### సిద్దార్థ ఇంజినీరింగ్ కళాశాల ఆవిర్భావదినోత్సవంలో నిర్వాహకులు



తిరుపతి విద్య సెప్టెంబర్ 28 ప్రభాతవార్త

రాయలసీమలోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్యను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా సిద్దార్థ ఇంజినీరింగ్ కళాశాలను స్థాపించినట్లు కళాశాల వైస్ చైర్మన్ విజయరెడ్డి తెలిపారు. తిరుపతి రూరల్ గొల్లపల్లెలోని కళాశాల ప్రాంగణంలో ఆవిర్భావదినోత్స వ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ వై.ఆనంద్ రెడ్డి, వైస్ చైర్మన్ విజయరెడ్డి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. వై.ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ 2009లో ప్రారంభమైన కళాశాల ప్రగతిలో బోధన, బోధనేతర సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమ న్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు కళాశాల నిరంతరం కృషి చేస్తోందన్నారు.వైస్ చైర్మన్ విజయరెడ్డి మాట్లాడుతూ కళాశాల చైర్మన్ స్వర్గీయ కొండారెడ్డి ఆశయాలకు అనుగుణంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఇంజినీరింగ్ విద్యతో పాటు విద్యార్థుల్లో నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్లోనూ విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తామని తెలిపారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు ఆకట్టుకున్నాయి. కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి డిగ్రీ కళాశాల జాబ్ మేళాకు విశేష స్పందన

### నియామక పత్రాలు అందించిన ముక్కా వరలక్ష్మమ్మ




రైల్వేకోడూరు రూరల్ సెప్టెంబర్ 28(ప్రభాతవార్త)::

రైల్వేకోడూరు మండలంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాల లో సోమవారం నిర్వహించిన రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ మరియు సిటాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపనంద రెడ్డి ఆదేశాల మేరకు జాబ్ మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రూపనంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఆంధ్రప్రదేశ్ లో నిరుద్యోగ సమస్యను పారదోలేందుకు జాబ్ మేళాలను నిర్వహిస్తున్నారని, అందువల్ల కొంతవరకు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావడం జరుగుతుందని ప్రతి ఒక్క నిరుద్యోగి ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని కుటుంబ పోషణకు ఆధారంగా తల్లిదండ్రులను సంరక్షి ంచుకోవచ్చని ఆమె అన్నారు. కోడూరు ప్రాంతంలోని స్థాయి డిగ్రీ కళాశాలలో ఈ జాబ్ మేళాను నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని అన్నారు. ఈ జాబ్ మేళాలో ఎంపికైన వారికి 13,500 నుండి 25 వేల వరకు వేతన సదుపాయం అందజేస్తున్నదని ఆమె అన్నారు. సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా రాబోయే కాలంలో యువతకు చక్కటి ఎంప్లాయిమెంట్లు, ట్రైనింగ్ మరియు సర్టిఫికెట్ కోర్సు, అడ్వాన్స్ ట్రైనింగ్, యువతకు శిక్షణ ఇవ్వడం తో పాటు యువతకు జాబ్ మేళాకు ద్వారా ఇంటర్వ్యూ నిర్వహించి అర్హత కలిగినటువంటి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన చక్కటి ఉపాధి దొరుకుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి 12 జాతీయ కంపెనీలు జాబ్ మేళాకు రావడం దాదాపు 120 మంది హాజరుకాక 63 మంది వివిధ కంపెనీలకు అర్హత పొందడం జరిగిందని అలాగే 20 మందిని ఇంటర్వ్యూకు స్లాట్ లిస్ట్ జరిగిందని అన్నారు. అదేవిధంగా జిల్లా నైపుణ్యాధికారి ఆర్ లోకనాథం మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గం తిరుపతిలో చేర్చడం ద్వారా ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి దొరకడం జరుగుతుందని ప్రతి ఒక్కనిరుద్యోగి ఈ

## కేవీబీపురం ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టిన సుస్మితారెడ్డి

కేవీబీపురం, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:



తిరుపతి జిల్లాలోని మండలాలకు ప్రత్యేకాధికారులను నియమిస్తూ కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాలు జారీ చేశారు. కేవీబీపురం మండల ప్రత్యేకాధికారిగా శ్రీకాళహస్తి డీఎల్డీవో సుస్మితారెడ్డి సోమవారం ఉదయం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరికి విద్యుత్ సౌకర్యాలు, తాగునీటి సమస్య, పారిశుధ్య కార్యక్రమాలు ఎలాంటి పరిస్థితుల్లో మా దృష్టికి తీసుకొస్తే తక్షణం పంచాయతీ కార్యదర్శులు ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఎప్పటికప్పుడు పంచాయతీ కార్యదర్శులు పంచాయతీల ప్రజల సమస్యలను మండల కేంద్రాలలోఉండి తెలుసుకుని వారికి పరిష్కరించే చర్యలు చేపట్టాలని కోరారు. ఎంపీడీవో మాలతి, ఈవోపీఆర్డీ, ఈపీఆర్ఏపీఎం, ఏపీవో తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్కు తూట్లు...ముదిరాజ్సంఘం ఆగ్రహం

సత్యవేడు, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:



సత్యవేడులోని జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ ఆధునీకీకరణకు సంబంధించి అత్యవసరంగా ఏర్పాటు చేసిన శిలాఫలకంలో ప్రోటోకాల్కు తూట్లు పొడిచారని స్థానిక ముదిరాజ్ సంఘం నేతలు, కార్యవర్గ సభ్యులు ఆరోపించారు. ఈవిషయాల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు సోమవారం స్థానిక ఎంపీడీవోకు వినతి పత్రం సమర్పించారు. అర్ధరాత్రి ఆగమేఘాలపై గెస్ట్ హౌస్కి ఏర్పాటు చేసిన శిలాఫలకంలో స్థానికంగాఉన్న ఎంపీటీసీ సభ్యుల పేర్లు, సర్పంచ్ పేరు ఎందుకు వేయలేదు. ఇందులో ఎవరు ఏ రకంగా ప్రవర్తించారు అనే విషయాలపై నిగ్గు తేల్చాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే వేసినశిలాఫలకాన్ని తొలగించి ప్రోటోకాల్ ప్రకారం అందరి పేర్లు అందులో చెక్కించి స్థానిక ప్రజాప్రతినిధులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరులు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శివయ్య, క్రియాశీలక, సభ్యులు పురుషోత్తం, గురు ప్రసాద్, హేమంత్, పృథ్వి, బీసీ కాలనీ కుమార్, గురునాథం, మదనంబేడు వెంకటేశ్వరులు తదితరులు పాల్గొన్నారు. ఈ విషయంపై ఎంపీడీవో మాట్లాడుతూ పది రోజుల్లో కొత్త శిలాఫలకం ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాటు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

## మాజీ ఎంపీపీ సతీమణి గీత చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళి



విజయపురం, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:

విజయపురం మండలం మాజీ ఎంపీపీ డి.లక్ష్మిపతిరాజు సతీమణి గీత ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని నెహ్రూనగర్ లో సోమవారం వారిస్వగృహం లో ఆమె చిత్రపటానికి నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పలువురికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## యర్రావారిపాలెంలో ఘనంగా పులివర్తి సుధారెడ్డి జన్మదిన వేడుకలు

యర్రావారిపాలెం సెప్టెంబర్ 28(ప్రభాత వార్త ):

టీడీపీ నాయకురాలు పులివర్తి సుధారెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం యర్రావారిపాలెం మండలంలో పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు మరింత సేవలందించాలని ఆకాంక్షి స్తూ తలకోన సిద్ధేశ్వరస్వామి ఆలయంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.మండల కేంద్రంలో టీడీపీ మండల అధ్యక్షుడు దేశిరెడ్డి రఘునాథ్, ప్రధాన కార్యదర్శి మహేష్ నాయుడు, తెలుగుయువత అధ్యక్షుడు నిరంజన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సుధారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిన్నపరెడ్డి లక్షీ ్మదేవి, రాయపాటి బాలకృష్ణమనాయుడు, నాగార్జునరెడ్డి, కమళ్ల రాజు, పురుషోత్తం, చింతగుంట నాగభూషణం, బెంగుళూరు రాజకుమారి సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీ కమ్మ పల్లె జడ్పీ పాఠశాలకు స్పోర్ట్స్ డ్రెస్ వితరణ

పుల్లంపేట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:

మండల పరిధిలోని టీ కమ్మపల్లె జడ్పీ హైస్కూల్ కు సోమవారం పాండిచ్చేరి డాక్టర్ గూడూరు సుబ్బరాయుడు తల్లి సీతమ్మ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా టీ కమ్మపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు బాలుర, బాలికల, విభాగంలోని విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్సులను ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలోని పాఠశాలలో విద్యార్థులకు సాఫ్ట్ బాల్ బ్యాట్ డ్రెస్సులు అందజేయడం ఆనందదాయకమని ఈ పాఠశాల పేరు ప్రఖ్యాతలు రాష్ట్రస్థాయిలో నిలుపుతారని ఆకాంక్షి ంచారు. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ దాతల విరాళాలతో క్రీడాకారులు రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లేందుకు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొని పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు ఈ కార్యక్రమంలో చక్రధర్ రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ సిభక్తుల, వేణుగోపాల్, వ్యాయామ ఉపాధ్యాయుడు దిగదారి నాగరాజు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఓబులవారిపల్లి స్పెషల్ అధికారిగా సురేష్ కుమార్...



ఓబులవారిపల్లి28 సెప్టెంబర్ ప్రభాతవార్త

ఓబులవారిపల్లి ప్రత్యేక అధికారిగా సురేష్ కుమార్ ను తిరుపతి జిల్లా కలెక్టర్ నియమించినట్లు ఎండిఓ రాజేంద్ర తెలిపారు సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమావేశమై విధులను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన అధికారులును ఉద్దేశించి మాట్లాడు తూ ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించి మండల స్థాయి అధికారులు మరియు పంచాయతీ అధికారులు కార్యదర్శులు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు ప్రజలకు సమస్యలపై పరిష్కార మార్గాలు చూపాలన్నారు ఎక్కడ ఎటువంటి సమస్యలు లేకుండా విద్య వైద్యం మంచినీటి సమస్య. వీధిలైట్లు సమస్యలు లేకుండా పరిష్కారం మార్గాలు చూపాలని ఆయన సూచించారు ఈవోపీఆర్డి ఇంచార్జ్ . ఎంపీడీవో రామ్మోహన్ రెడ్డి కృష్ణయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా పెనగలూరు కెజీబీవీ జూనియర్ కళాశాల ప్రారంభం



పెనగలూరు(సెప్టెంబర్ 28)ప్రభాతవార్త

పెనగలూరు మండలం పెనగలూరు కేజీబీవీ జూనియర్ కళాశాల భవనాన్ని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి, ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల సంస్థ రాష్ట్ర చైర్మన్ కె. కె. చౌదరి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథనాయుడు, టీడీపీ రాష్ట్ర సాంస్కృతి విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, జనసేన రాష్ట్ర నాయకుడు తాతంశెట్టి నాగేంద్ర, ప్రిన్సిపాల్ ఎం. సుచరిత లు ఘనంగా ప్రారంభించారు. సోమవారం నూతన భవనానికి రిబ్బన్ కత్తిరించి పూజలు చేసారు. అనంతరం శీలపాలకన్ని ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థ మంచి మార్గం లో నడుస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థినులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడివో మోహన్, తహసీల్దార్ సుమని, ఆర్ ఐ రామ్మోహన్, ఎంఈవోలు గిరి వరదయ్య, సుబ్బరాయుడు, ప్రధానోపాధ్యాయులు మహేష్ నాయుడు, కోటపాటి యానాదయ్య, విశ్వేశ్వర నాయుడు, టీడీపీ మండల అధ్యక్షులు ఎంజర్ల నారాయణ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కొత్త బాలకృష్ణ, బియల్ నరసింహ రెడ్డి, దాసరి దామోదర్ నాయుడు, సుదర్శన్ చౌదరి, మండల ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల రవి, చక్రంపేట సురేష్ రెడ్డి, కె ఎన్ ఆర్, జనసేన నాయకులు గోబ్బూరి హరి, రాజేష్, సాయి, ఉగ్ర నరసింహ, ప్రదీప్, కొత్తపల్లి కళా చంద్ర, నాగేశ్వర నాయుడు, రామ్మోహన్ నాయుడు, మాడపూరి శ్రీనివాసులు, పాలూరు సుధాకర్ నాయుడు, మారంరెడ్డి నరసింహులు, శివయ్య, సింగనమల నరేష్, కాకి శ్రీరాములు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తులసి హైస్కూల్లో మోడీ సేవా సంకల్ప మహా అభియాన్...

రైల్వే కోడూరు రూరల్ సెప్టెంబర్ 28( ప్రభాతవార్త)::

రైల్వే కోడూరు మండలంలో శ్రీ తులసి ఎడ్యుకేషనల్ అకాడమిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ప్రజా సేవకు 25 సంవత్సరాల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సేవా సంకల్ప మహా అభయాన్ కార్యక్రమాన్ని తులసి హైస్కూల్లో కరస్పాండెంట్ మేకపాటి తులసి రైల్వే కోడూరు బిజెపి నాయకులు సాయం శ్రీధర్ ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకటి నుంచి 5వ తరగతి పిల్లలకు వికసిత్ భారత్ 2047 చిత్రలేఖనం, మరియు ఆరు నుంచి పదవ తరగతి పిల్లలకు వ్యక్తిత్వ పోటీలు వ్యాసరచన పోటీలను నిర్వహించి అద్భుతమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానమంత్రి మోడీ చిత్రాలతో కూడిన మెమొంటోలను పార్టిసిపేట్ సర్టిఫికెట్లను ప్రదానం చేయడం జరిగింది. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కోడూరు సంఘ చాలక అనుగంటి దశరథ రామయ్య వీహెచ్పీ కోడూరు ప్రఖండ అధ్యక్షులు దరిశ వెంకట్ రెడ్డి రిటైర్డ్ సంస్కృత లెక్చరర్ సుబ్బరామరాజు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## శేషాచల జీవ వైవిధ్యంపై అవగాహన

తిరుపతి రూరల్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త




శేషాచల జీవ వైవిధ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీయూ) లో వారం రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. సౌత్ఈస్ట్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో జాతీయ బయోడైవర్సిటీ బోర్డు సభ్యుడు వేంకటేశ్వర ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవ వైవిధ్యం సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వన్యప్రాణులు, పక్షులు, మొక్కల సంరక్షణకు విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రకృతి సమతౌల్యాన్ని కాపాడుకోవడంలో జీవ వైవిధ్యం కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిం చారు. ఈ పోటీల ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై చైతన్యం పెంపొందించడం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఆసక్తిగా పాల్గొన్నారు.

## మహిళలకు పెట్టుబడులపై అవగాహన

### తిరుపతిలో నారీ నివేశ్ యాత్ర

తిరుపతి విద్య, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



మహిళల్లో ఆర్థిక అవగాహన పెంచడంతో పాటు పెట్టుబడులపై చైతన్యం కల్పించేందుకు హెచ్డీఎఫ్సీ మ్యూచువల్ ఫండ్ చేపట్టిన నారీ నివేశ్ యాత్ర తిరుపతి విడత ముగిసింది. చెన్నైలో జూన్ 26న ప్రారంభమైన ఈ యాత్ర ఆరు నెలల పాటు దేశవ్యాప్తంగా కొనసాగనుంది.యాత్రలో భాగంగా ప్రత్యేక వాహనాల ద్వారా నగరంలోని కోర్లకుంట, తిరుపతి మార్కెట్, లీలామహల్, గాంధీ రోడ్ తదితర ప్రాంతాల్లో మహిళలకు ఆర్థిక అంశాలపై అవగాహన కల్పించారు. వీధి నాటకాలు, సదస్సుల ద్వారా పొదుపుతో పాటు దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళిక, పెట్టుబడుల ప్రాధాన్యతను వివరించారు.సిస్టమాటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్ (ఎస్ఐపీ) ద్వారా క్రమబద్ధంగా పెట్టుబడులు పెట్టే విధానం, దీర్ఘకాలికంగా సంపదను సమకూర్చుకునే అవకాశాలపై వివరించారు. మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులకు కేవైసీ పూర్తి చేయడం, సెబీ ఆమోదిత సంస్థల వివరాలను పరిశీలించడం వంటి అంశాలను తెలియజేశారు. పెట్టుబడులు మార్కెట్ నష్టాలకు లోబడి ఉంటాయని, సంబంధిత పథకం పత్రాలను పూర్తిగా చదివిన తర్వాతే పెట్టుబడి నిర్ణయం తీసుకోవాలని సూచించారు.దేశవ్యాప్తంగా మహిళా స్వయం సహాయక సంఘాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఆర్థిక ప్రణాళిక, పెట్టుబడులపై అవగాహన కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## పౌష్టికాహారంతో ఆరోగ్యవంతమైన సమాజం

### ఎంఆర్పల్లిలో పోషణ మాసం కార్యక్రమాలు

తిరుపతి విద్య, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త



గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు చిన్నారులకు సంపూర్ణ పోషణ అందించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చామంతి శ్రీనివాస్ సూచించారు. పోషణ మాసం, అంగన్వాడీ ఉత్సవాల్లో భాగంగా ఎంఆర్పల్లిలోని ఐదు అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని గర్భిణులు, బాలింతలు సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన శిశువుల జననానికి గర్భధారణ సమయంలో తల్లులు పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గర్భిణులు పీఎంఎంవీవై పథకంలో నమోదు చేసుకుని ప్రభుత్వ ప్రోత్సాహకాలను పొందాలని సూచించారు.పుష్ప మాట్లాడుతూ చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమన్నారు. తల్లులకు పోషణపై అవగాహన కల్పించడంతో పాటు నవచేతన యాప్ వినియోగంపై వివరించారు. కార్యక్రమంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలను సన్మానించారు.కార్యక్రమంలో సీడీపీఓ సుధారాణి, సూపర్వైజర్ హేమావతి, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, తల్లులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకు సహకరించండి సార్...

### న జిల్లా కలెక్టర్ను కోరిన ఎమ్మెల్యే ఆదిమూలం

సత్యవేడు, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:




సత్యవేడు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో విద్యా, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం తిరుపతి జిల్లా కలెక్టర్ను కోరారు. నియోజకవర్గం లోని గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, పాఠశాల భవనాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిచ్చాటూరు మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంపౌండ్ వాల్ నిర్మాణంతో పాటు అదనపు తరగతి గదుల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. అదే విధంగా బీఎన్ కండ్రిగ మండలం గాజులపెళ్లూరు వైసీ మండలపరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి సరిపడ నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నారాయణవనం మండలం జడ్పీ హైస్కూలు గోల్స్లో అదనపు మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే సత్యవేడు నియోజకవర్గంలోని ఏడు మండలాలపరిధిలో గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి, పాఠశాల భవనాల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ని కోరారు. ఎమ్మెల్యే చేసిన విజ్ఞప్తులపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. సత్యవేడు నియోజకవర్గంకు చెందిన ఏడు మండలాల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జ్వరాల నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించండి

నారాయణవనం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :



డెంగ్యూ, చికెన్గున్యా, టైఫాయిడ్ జ్వరాల వంటి వ్యాధులను నివారించాలంటే ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించాలని మండల వైద్యాధికారులు డాక్టర్ దర్శిత్రాజ్, రాగసుధలు తెలిపారు. సోమవారం మండలంలోని కల్యాణపురం పంచాయతీ చిదాస్పిన్నింగ్ సమీపంలోని వడ్డీళ్లలో వారు పర్యటించారు. అక్కడ ప్రజలతో వారు మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని, అలాగే ప్రతి శుక్రవారం డ్రై డేను పాటిస్తే దోమల ఉత్పత్తి జరగదన్నారు. ప్రధానంగా నీటి నిల్వ వుండకుండా చూడాలన్నారు. నీటి తొట్టేలను ఆరపెట్టాలన్నారు. అనంతరం డెంగ్యూ వ్యాధి లక్షణాలు, వాటి వ్యాప్తి గురించి ప్రజలకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. దోమతెరలను వాడాలని, ఆల్అవుట్ను ఉపయోగించాలన్నారు. వేపాకు పొగ వేస్తే మంచిదన్నారు. అలాగే మండలంలోని వెత్తలతడుకు బిసీకాలనీలో మలాథిన్, 25శాతం పౌడర్లు కలిపి స్ప్రేయింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రావణి, పద్మావతీ, రేవతి, కవిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువతలో మార్పు కోసమే ఆఫరేషన్ త్రిసూల్ : సిఐ రవీంద్ర

నారాయణవనం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :

యువతలో మార్పు కోసమే ఆఫరేషన్ త్రీసూల్ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్న పుత్తూరు రూరల్ సిఐ రవీంద్ర తెలిపారు. సోమవారం సాయంత్రం స్థానిక సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాలకు సమీపంలో యువతతో ఆపరేషన్ త్రిసూల్పై అవగాహన కార్యక్రమంను జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం యువత చెడు అలవాట్లకు బానిసై తమ బంగారు జీవితాలను నాశనం చేసుకుంటున్నట్టు గుర్తు చేశారు. ఇందులో ప్రధానంగా గంజాయి, మద్యంకు అలవాటు పడరాదన్నారు. గంజాయికి బానిసైతే జీవితం నాశనం కావడం ఖాయమన్నారు. అలాగే మహిళతో సంబందాలు వుండరాదన్నారు. మోటారుసైకిల్ను నడిపేటప్పుడు తప్పక హెల్మెట్ వాడాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు లోకనాథం, ఆశీర్వాదం, సిబ్బంది మోహన్, చిట్టిబాబు, యువత పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి డివిజన్

## దర్గా గార్మి పండుగలో హిందూ...ముస్లింలు బాయి బాయా



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పానగల్ దర్గా వీధి మాత్రం ప్రపంచానికి మతసామరస్యం అంటే ఏమిటో చాటి చెబుతోంది. అస్సలాము అలైకుమ్, నమస్కారం అంటూ హిందువులు, ముస్లింలు ఒకే దగ్గర కలిసి భుజం భుజం కలిపి జరుపుకున్న వేడుక నిజంగా కనుల పండుగగా మారింది. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే హజరత్ జుమ్లే షాఫీర్ దర్గాలో గ్యార్మీ పండుగ వేడుకలు ఆధ్యాత్మిక శోభతో, మానవతా పరిమళంతో వెల్లివిరిశాయి. దర్గా పీఠాధిపతి సయ్యద్ అహ్మద్, దర్గా నిర్వాహకులు సయ్యద్ బాబా ఫరీద్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ మహా కార్యక్రమం శ్రీకాళహస్తి చరిత్రలో మరో మైలురాయిగా నిలిచింది. హజరత్ మహబూబ్ సుభాని అంటే భక్తుల నోటిలో మస్తానయ్య స్వామి గ్యార్మీ పండుగ సందర్భంగా దర్గా ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి పోయింది. అల్లా, అయ్యప్ప అనే తేడా లేకుండా వందలాది మంది భక్తులు దర్గాకు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఉరుసు కమిటీ అధ్యక్షులు నాగేశ్వరరావు, న్యాయవాది గుమ్మల్ల రాజేశ్వరరావు, ఎంఎస్ జమ్రుద్ బాదుషా, హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ అధినేత మునీర్ భాషా, ప్రొఫెసర్ జమీల్ బాషా, కె. ఉదయ భాస్కర్, హరి నాయుడు, మహమ్మద్ అన్సర్, కాలేషా, జిమ్లేష షాహి, అమీన్, భావజాన్, రహీమ్ ఖాన్, అబ్దుల్లా, యాసీన్, యాకూబ్, మహమ్మద్, ఇన్స్పెక్టర్ షేక్షావలి, టిడిపి పార్టీ జోన్ ఇంచార్జ్ సింధుజ మేడం, మల్లికార్జున్ కుటుంబ సభ్యులు స్వామివారి సేవలో పాల్గొని ఆశీస్సులు తీసుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో ఇలాంటి వేడుకలు మరిన్ని జరగాలని, ఇదే స్ఫూర్తితో అందరూ కలిసి ఉండాలని పీఠాధిపతులు ఆకాంక్షించారు.

## సిలంబంలో శ్రీకాళహస్తి చిన్నారుల ప్రతిభ



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త: నెల్లూరు సోమిశెట్టి కళ్యాణ మండపం వేదికగా సిలంబం అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సిలంబం స్టేట్ లెవెల్ ఛాంపియన్ షిప్ 2026 లో శ్రీకాళహస్తి విద్యార్థులు తమ సత్తా చాటారు. రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన క్రీడాకారులను తమ కర్ర సాముతో చిత్తు చేసి మూడు పతకాలను కైవసం చేసుకున్నారు. అండర్14 విభాగంలో శ్రీకాళహస్తికి చెందిన జోషిత్ 50 కేజీల విభాగంలో ప్రత్యర్థులపై విజృంభించి బంగారు పతకాన్ని సాధించగా, లితిక 60 కేజీల విభాగంలో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. అలాగే క్లారిసీ 40 కేజీల విభాగంలో రజత పతకాన్ని సాధించి తన ప్రతిభను చాటుకుంది. ఈ ఛాంపియన్ షిప్ కు సిలంబం అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు కె.తనిగివేలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యదర్శి డాక్టర్ రెన్ని ధనుష్ ఆధ్వర్యంలో పోటీలు ఘనంగా జరిగాయి. విజేతలను నిర్వాహకులు అభినందిస్తూ భవిష్యత్తులో జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

## పల్లె ప్రగతికి ఎన్డీయే కూటమి బాటలు

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త : గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిన గ్రామీణాభివృద్ధిని గాడిలో పెట్టి, పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా బలమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం పల్లె ప్రగతికి బాటలు వేస్తోందని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిఎం. ఉమేష్ రావు కొనియాడారు. మీడియాతో మాట్లాడుతూ దార్శనికుల నాయకత్వంలో పల్లె ప్రగతి పరుగులు పెడుతోందని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల దార్శనిక నాయకత్వంలో రేపు నెల్లూరు జిల్లా ఉదయగిరిలో పల్లె పండుగ ప్రారంభోత్సవం చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీమాల భాస్కర్, డి.వి.నారాయణ, చిల్లకూరు మణి, కోట చంద్రశేఖర్, పూల శేఖర్, పసుపులేటి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాకవి జాషువాకు ఘనంగా నివాళి



బుచ్చినాయుడు కండ్రిగ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త: సమాజంలోని అసమానతలపై తన రచనలతో చైతన్యం రగిలించిన మహాకవి గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకుని సోమవారం మండలంలోని కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి, యువశ్రీ మురళి, బుచ్చి నాయుడు కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కె. రమణయ్య ఆధ్వర్యంలో ఘనంగా చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు యువశ్రీ మురళి, ప్రధానోపాధ్యాయులు కె. రమణయ్య మాట్లాడుతూ సమాజంలోని అసమానతలు, దురాచారాలు, అంటరానితనంపై జాషువా అని కొనియాడారు. జీవశాస్త్రం ప్రత్యేక మెటీరియల్ ను సంబంధిత ఉపాధ్యాయులు విజయ్ కుమార్, లక్ష్మయ్యలు ప్రధానోపాధ్యా యురాలు వాణి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లివెట్టు పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మయ్య, నాదెండ్ల మురళి, జగన్నాథం, దాసు, మాధవీలత, సుజన, రమేష్, విజయ్ కుమార్, బుచ్చినాయుడు కండ్రిగ ఉపాధ్యాయులు తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాసులు, పి. సుబ్బారావు, ఆర్. ఆనందయ్య, ఆర్. షమ్మా, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాగు భూములకు పట్టాలు ఇవ్వాలి

బుచ్చినాయుడు కండ్రిగ, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త: కుకంబాక రెవెన్యూ సర్వేనెంబర్ 81లో పేదలకు పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ డే లో ఎమ్మార్వో కు వినతి పత్రం అందించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం మండల పార్టీ కార్యదర్శి నలుగురి రమణయ్య మాట్లాడుతూ కుకంబ్బాక రెవిన్యూ సర్వే నంబర్ 81 లో సుమారు 65 ఎకరాలు భూమిని గత కొన్ని సంవత్సరాలుగా పేదలు సాగులో వరి, మినుము, పెసర, సజ్జల పంటలతో వ్యవసాయ సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే గ్రామానికి చెందిన కొందరు అనర్హులు ఐదు నాలుగు ఎకరాలు ఇతరుల భూములను ఆక్రమించుకొని రాత్రికి రాత్రి ట్రాక్టర్ తో దీన్ని ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాల గురవయ్య, రైతు సంఘం నాయకులు తిరుపలయ్య రమణయ్య, దయ, వెంకీ, కృష్ణమ్మ,బాలాజీ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మీ ఊరిలో మీ సేవ కోసం 104 వైద్య సేవలు

బుచ్చినాయుడు కండ్రిగ,సెప్టెంబర్ 28 ప్రభాతవార్త: గ్రామాలలో వైద్య సేవలను ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం 104 వైద్య సేవలను ఏర్పాటు చేసిందని మీకోసం మీ ఊరిలో మీ సేవ కోసం 104 వైద్య సిబ్బంది నిర్ణయించిన వారం ప్రకారం అందుబాటులో ఉంటుందని సిబ్బంది ప్రజలు గుర్తించి ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ వైద్యాధికారి మురళీధర్ రెడ్డి తెలిపారు.

## విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు



బుచ్చినాయుడు కండ్రిగ,సెప్టెంబర్ 28 ప్రభాతవార్త: జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా బుచ్చినాయుడు కండ్రిగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. తిరుపతి జిల్లా నుండి వచ్చిన కంటి వైద్య నిపుణులు జి. నారాయణ స్వామి ఆధ్వర్యంలో, వైద్యాధికారులు డాక్టర్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ ఉదయ్ కుమార్ మరియు ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాలల్లో ఈ పరీక్షలు చేపట్టారు. విద్యార్థుల ఆరోగ్యానికి, చదువుకు ఇబ్బందులు కలగకుండా పరీక్షలు నిర్వహించి ఉచితంగా చికిత్స, కంటి అద్దాలు అందించడం, అవసరమైతే జిల్లా ఆస్పత్రులకు రెఫర్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలో...ఈడీ కిషోర్ ఆకస్మిక తనిఖీ



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోకు కడప ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.ఆర్.కె. కిషోర్ ఆకస్మికంగా విచ్చేసి పరిశీలించారు. ప్రయాణ ప్రాంగణంలో ప్రయాణికులకు కల్పిస్తున్న సౌకర్యాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. శుద్ధి చేసిన తాగునీరు, టాయిలెట్లు, ఫ్యాన్లు, సిట్టింగ్ సౌకర్యాలను స్వయంగా తనిఖీ చేసి ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గ్యారేజ్ నందు సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డిపోలో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా పెండింగ్ లో ఉన్న సివిల్ ఇంజనీరింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత సివిల్ విభాగం అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈడీతో పాటు తిరుపతి డిప్యూటీ సీఎం, డిప్యూటీ సీటీఎం లు విచ్చేశారు. డిపో మేనేజర్ రేవతి ట్రాఫిక్ గ్యారేజ్ సూపర్వైజర్లు, సిబ్బంది, అన్ని అసోసియేషన్ లీడర్లు గేట్ మీటింగ్ లో పాల్గొన్నారు.

## జీతం పెంచి, రెగ్యులర్ చేయాలి




శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త : గ్రామ రెవెన్యూ పాలనలో కీలక పాత్ర పోషిస్తూ బండెడు కష్టం చేస్తున్న వీఆర్ఏలను వెంటనే రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం కింద రూ.26 వేల కనీస వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన వీఆర్ఏలు సోమవారం శ్రీకాళహస్తిలో సహాయ నిరాకరణ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని రామసేతు వంతెన నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ఈ ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సంఘీభావం తెలిపిన సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని మండిపడ్డారు. అనంతరం వీఆర్ఏలు ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం నాయకులు శివ, బాలగురవయ్య, దుర్గా, భవాని, రమణయ్య, హరి, మస్తానమ్మ, వెంకటేష్, టి. గురవయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆసుపత్రిపై ఉన్నత స్థాయి కమిటి విచారణ

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 28 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో ఇటీవల వెలుగు చూసిన అవకతవకలకు సంబంధించి విచారణకు మంగళవారం ఉన్నత స్థాయి కమిటి రానున్నట్లు తెలిసింది. సుమారు 10 మందిని విచారణకు హాజరుకావాలని కమిటి ఆదేశించింది. ఇక్కడ జరుగుతున్న అవకతవకలను బయటకు రానివ్వకుండా ఆసుపత్రి సూపరింటెండెంట్ అన్ని ముందుజాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు సమాచారం.వచ్చే కమిటికి సకల సదుపాయాలు ఏర్పాటు చేసారు. అయితే అవకతవకలు బయట పడిన తరువాత సూపరింటెండెంట్ జాగ్రత్త పడ్డారు. అత్యవసర సీజర్‌లు కకూడా చేపట్టినట్లు సమాచారం.

## గుడిమల్లంలో ఐఆర్ఎస్ అధికారి



ఏర్పేడు,సెప్టెంబర్ 28 ప్రభాతవార్త: మండలంలోని గుడిమల్లంలో వెలసిన ఆనందవల్లి సమేత పరశు రామేశ్వరుని సన్నిధిలో సోమవారం ఐఆర్ఎస్ అధికారి ఎం.విజయకుమార్ కుటుంబంతో దర్శించు కున్నారు. వారికి ఆలయ ప్రధాన ద్వారం వద్ద ఆలయ చైర్మెన్ బత్తల గిరినాయుడు, ఇఓ మునిశేఖర్ ఆలయ వేదపండితులు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల దర్శనం తరువాత వారికి ఆలయ మర్యాదలతో వేదపండి తులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలు అందించారు.ఆయనతో పాటు ఐఆర్ఎస్ జాయింట్ కమిషనర్ బాలమురళీధరన్,ఉమ్మడి జిల్లా ఇన్‌కంటాక్సు అధికారులు పాల్గొన్నారు.

## సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను అరెస్ట్ చేయాలి



శ్రీకాళహస్తి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త: ప్రజాస్వామ్యంలో ప్రజలకు లభించే అత్యంత విలువైన హక్కు ఓటు హక్కు అని, అటువంటి ఓటు హక్కును ఎస్ఐఆర్ కార్యక్రమం పేరుతో లక్షల సంఖ్యలో తొలగిస్తున్న చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను వెంటనే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు జరిగితే ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని కైవసం చేసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌రెడ్డి, సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిరణ్, గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త నరసయ్య, కార్యదర్శి ఇళయరాజా, గోపి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీను గౌడ్, జిల్లా పరిపాలన కమిటీ చైర్మన్ రత్నం, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు హరికృష్ణ, స్పోర్ట్స్ సెల్ చైర్మన్ బాబు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వినోద్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, నాగలాపురం మండల అధ్యక్షులు షణ్ముగం, సూళ్లూరుపేట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు శ్వేత, దొరవారిసత్రం మండల మహిళా అధ్యక్షురాలు చాముండేశ్వరి, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్‌కు ఆత్మీయ సన్మానం



తొట్టంబేడు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త: అంగన్వాడీ అంటేనే పేద పిల్లల పాలిట అమ్మ ఒడి, అలాంటి ఒడికి నిజమైన అర్థం చెబుతున్నారు. తొట్టంబేడు మండలం కొత్త కండ్రిగ గ్రామ అంగన్వాడీ టీచర్ మనీశ్రీ. సోమవారం కొత్త కండ్రిగ అంగన్వాడీ కార్యాలయం వద్ద జరిగిన సన్మాన సభ అందుకు నిదర్శనం. గ్రామంలోని చిన్నారుల తల్లిదండ్రులంతా స్వచ్ఛందంగా తరలివచ్చి టీచర్ మనీశ్రీని శాలువాతో సన్మానించి, పూలమాలలు వేసి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. తల్లిదండ్రులు భావోద్వేగంతో మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు చాలా మందిని చూశాం, కానీ మనీశ్రీ వంటి అంకితభావం ఉన్న టీచర్ ను ఎక్కడా చూడలేదు. కేవలం జీతం కోసం కాకుండా, సేవా దృక్పథంతో పని చేస్తున్న మనీశ్రీ నిజంగా ఈ ప్రాంతానికి దొరికిన వరమని వారు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన అనేక మంది తల్లులు, తండ్రులు, చిన్నారులు పాల్గొని టీచర్‌కు వీడ్కోలు కాకుండా, ఘన సన్మానం చేశారు.

## పట్టణ వాసులకు నివాస ధృవీకరణ పత్రాలు

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్, కొండమిట్ట తదితర ప్రాంతాల ప్రజల దశాబ్దాల కలను నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల సుధీర్‌రెడ్డి నెరవేర్చే దిశగా అడుగులు వేశారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి పట్టా లేక ఇబ్బందులు పడుతున్న పేదలకు నివాస ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయించేందుకు ఎమ్మెల్యే చొరవ తీసుకున్నారు. సోమవారం 22వ వార్డు ఇంచార్జ్ నెమళ్లూరు బుజ్జి, 23వ వార్డు ఇంచార్జ్ నాగమల్లి దుర్గాప్రసాద్, 24వ వార్డు ఇంచార్జ్ బీమాల మునికృష్ణ తెదేపా నాయకులు వజ్రం కిషోర్, వినయ్ కుమార్ శ్రీకాళహస్తి ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో సుబ్రహ్మణ్యంని కలిసి సమావేశమయ్యారు. ఈ ప్రాంతాలకు నివాస ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. ప్రజల సమస్యలను పూర్తిగా విన్న ఎమ్మార్వో సానుకూలంగా స్పందించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు గెడిపూడి విజయ్ కుమార్ కూడా ప్రజలకు ఇంటి పట్టాలు ఇప్పించేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఎన్నో దశాబ్దాలుగా ఎన్టీఆర్ నగర్, కొండమిట్ట ప్రాంతాల్లో పేద ప్రజలు నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారని, ఎన్నికల ప్రచారంలో తమ సొంత ఇంటి కలను నిజం చేయాలని సుధీర్‌రెడ్డి గారిని కోరామని స్థానికులు తెలిపారు. ఫోటో

### రోటరీ క్లబ్ యూత్ యాక్టివిటీస్,చెకుముకి పోటీల్లో ..

## ద స్కూల్ విద్యార్థుల ప్రతిభ




శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త: చదువుతో పాటు సృజనాత్మక రంగాల్లోనూ తమదైన ముద్ర వేస్తూ శ్రీకాళహస్తిలోని ది స్కూల్ విద్యార్థులు విజయపరంపర కొనసాగిస్తున్నారు. తాజాగా రోటరీ క్లబ్ నిర్వహించిన యూత్ యాక్టివిటీస్ పోటీలతో పాటు, జిల్లా స్థాయి చెకుముకి సైన్సు సంబరాలలోనూ ఆ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పలు బహుమతులు కైవసం చేసుకున్నారు. రోటరీ క్లబ్ ప్రతి ఏటా నిర్వహించే యూత్ యాక్టివిటీస్ పోటీల్లో ఈ ఏడాది ది స్కూల్ విద్యార్థులు అన్ని విభాగాల్లోనూ సత్తా చాటారని కరెస్పాండెంట్ జనార్ధన్ రావు జె. పవార్ తెలిపారు. నృత్య విభాగంలో సీనియర్ల కేటగిరీలో పదవ తరగతి విద్యార్థిని జె.హర్షితా భాయ్ తన అద్భుత నృత్య ప్రదర్శనతో ప్రథమ స్థానం దక్కించుకోగా, అదే తరగతికి చెందిన బి. గౌతమీ సుధ ద్వితీయ స్థానంలో నిలిచింది. జూనియర్స్ విభాగంలో ఆరవ తరగతి చిన్నారి ఎం. జయశ్రీ ప్రథమ స్థానం సాధించి అందరి ప్రశంసలు అందుకుంది. ఇక సాంప్రదాయ రంగోలి పోటీలో తొమ్మిదవ తరగతి విద్యార్థిని పూజ తన కళా నైపుణ్యంతో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. వక్తృత్వ పోటీల్లో సైతం ది స్కూల్ విద్యార్థులు అదరగొట్టారు. సీనియర్ల విభాగంలో తొమ్మిదవ తరగతి విద్యార్థినులు బి. గౌతమీ సుధ, ఎస్. రేషితలు ఉమ్మడిగా ప్రథమ స్థానం పంచుకోగా, పదవ తరగతి విద్యార్థి కె. కేతన్ ద్వితీయ స్థానం సాధించాడు. జూనియర్స్ విభాగంలో ఎనిమిదవ తరగతి బి. శ్రీవర్షిత ప్రథమ స్థానంలో నిలిచింది. చిత్రలేఖన పోటీలో తొమ్మిదవ తరగతి విద్యార్థినులు కె. లిఖిత ప్రథమ స్థానం, ఎ. లిఖితారెడ్డి ద్వితీయ స్థానం సాధించారు.అంతేకాకుండా తిరుపతిలో ఆదివారం జిల్లా స్థాయిలో నిర్వహించిన చెకుముకి సైన్సు సంబరాల పోటీల్లో కూడా ది స్కూల్ విద్యార్థులు టి. లాస్య ప్రియ, టి.ఆర్ ముఖేష్, ఎస్.కె. ఖలీద్ లు తమ సైంటిఫిక్ నైపుణ్యాన్ని ప్రదర్శించి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారు. విద్యతో పాటు క్రీడలు, కళలు, సైన్సు వంటి అన్ని రంగాల్లో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని, ఇలాంటి పోటీల్లో గెలుపొందడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం రెట్టింపవుతుందని కరెస్పాండెంట్ పేర్కొన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులందరినీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పి. విశాల, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించి అభినందించారు.

## అసమానతలపై కలం ఝుళిపించిన గుర్రంజాషువ

శ్రీకాళహస్తి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త: సమాజంలో అణగారిన వర్గాలు ఎదుర్కొంటున్న అవమానాలు కుల వివక్షను తన అక్షరాలతో ధైర్యంగా ప్రశ్నించిన మహాకవి గుర్రం జాషువ అని ఎస్వీ ఏ ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపల్ ఆర్‌బి వాణిశ్రీ అన్నారు. సోమవారం శ్రీకాళహస్తిలోని ఎస్వీఏ ప్రభుత్వ కళాశాలలో తెలుగువిభాగం ఆధ్వర్యంలో కవి గుర్రం జాషువ జయంతి వేడకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్‌వాణిశ్రీ మాట్లాడుతూ జాషువ తన కవిత్వాన్ని కేవలం సాహిత్యానికే పరిమితం చేయకుండా సామాజిక మార్పుకు ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగించారని కొనియాడారు. ఆమెతో పాటు ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ మన్యం.నరసింహులు,టి.గంగారామ్,అధ్యాపకులు కట్టా.సుబ్బారావు, శ్రీదేవి, గాయత్రి,హన్నా,పరంధామయ్యలు పాల్గొన్నారు.

## జెడ్పీబాలుర పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు



శ్రీకాళహస్తి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త: పట్టణంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సద స్సు ఏర్పాటు చేశారు.విద్యార్థుల్లో పెరుగుతన్న మానసిక ఒత్తిడి ఆత్మహత్యల నివారణ పై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సదస్సు నిర్వహించారు. న్యాయవాదులు మాట్లాడుతూ చిన్నచిన్న విషయాలకు మనోవేదనలకు గురై పిల్లలు ఆత్మహత్యలు చేసుకోవడం ఇల్లు వదలి వెళ్ళిపోవడం చట్టరీత్యా తీవ్రమైన అంశమని తెలిపారు. న్యాయవాదులు గుమ్మల రాజేశ్వరరావు, మల్లికార్జు నయ్య, పారాలీగల్ వాలంటీర్ బాబాపరీద్ కోర్టు సిబ్బంది శంకర్,ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్దులు పాల్గొన్నారు.

## కస్తూర్బా కళాశాల నూతన భవనం ప్రారంభం



చిట్వేలి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త: విద్యతోనే విలువ, వికాసం అను తలంపుతో కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేసిందని స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్,కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, రాష్ట్ర ఖాదీ బోర్డు చైర్మన్ కేకే చౌదరి, కస్తూరి విశ్వనాథ నాయుడు తదితరులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సి.కందులవారిపల్లి పంచాయతీలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో రూ. 2.12 కోట్ల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాల నూతన భవనాన్ని వారు ప్రారంభించారు. విద్యార్థినిలు ఉపాధ్యాయులు స్థానికులు వారిని ఘనంగా స్వాగతించారు.నూతన భవనాన్ని ప్రారంభించి బాలికలకు అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు.కళాశాలకు అవసరమైన మౌలిక వసతుల వివరాలను కూడా పరిశీలించారు. ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత బాలికలకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు, వారికి అనుకూలమైన వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ నూతన భవనంతో విద్యార్థినులకు మెరుగైన విద్యాభ్యాస వాతావరణం అందుబాటులోకి వచ్చిందన్నారు. కార్యక్రమంలో తాతం శెట్టి నాగేంద్ర, పంతగాని నరసింహ ప్రసాద్, విశ్వేశ్వర నాయుడు, బొప్పాయి గుండయ్య, లారీ సుబ్బరాయుడు, మండల టిడిపి బాధ్యుడు కాకర్ల నాగార్జున, టిడిపి నాయకులు గుత్తి నరసింహ, బాలు రామాంజనేయులు నాయుడు, మాదాసు నరసింహ,తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతి నిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కేజీబీవిలోని సమస్యలపై ప్రజా ప్రతినిధులుకు వినతి



పెనగలూరు, సెప్టెంబర్ 28ప్రభాతవార్త: పెనగలూరు మండలం కస్తూరిబా పాఠశాలలోని పలు సమస్యలపై ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా రూపానందరెడ్డి, ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల సంస్థ రాష్ట్ర చైర్మన్ కె. కె. చౌదరి, కస్తూరి విశ్వనాథ నాయుడు, పంతగాని నరసింహ ప్రసాద్ కి ప్రిన్సిపాల్ మామిళ్ళ సుచరిత, సిబ్బంది వినతి పత్రాన్ని ఇచ్చారు. సోమవారం కేజీబీవి జూనియర్ కళాశాల ప్రారంభోత్సవానికి వచ్చిన నాయకులకు సమస్యలు చెప్పారు. పాఠశాలలో నూతన బోరు ఏర్పాటు చేపించాలని, పిల్లలకు తాగునీటి కోసం నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, పాఠశాల ప్రేయర్ స్థలంలో బండలు వేపించాలని కోరారు. త్వరలో అన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి నుండి...ఊకా విజయకుమార్ నిష్క్రమణ

### -పార్టీకి,పదవికి రాజీనామా

తిరుపతి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఉన్న ఊకా విజయ్ కుమార్ వ్యక్తిగత కారణాలవల్ల తెలుగుదేశం పార్టీకి, అనుబంధ పదవులకు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు రాజీనామా లేఖను టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కు సోమవారం పంపారు. టిడిపి తనకు 2017లో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా, 2024 లో ఏపీ అర్బన్ డెవలప్మెంట్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నామినేటెడ్ పదవులు ఇచ్చి గౌరవాన్ని కల్పించారని పేర్కొన్నారు. తన సేవలపై నమ్మకంతో నాకు ఈ అవకాశాలు కల్పించినందుకు నాపై చూపించిన ఆదరాభిమానాలకు తాను ఎల్లప్పుడూ కృతజ్ఞుడైన ఉంటానని తెలిపారు. భవిష్యత్తులో పార్టీ మరింత విజయవంతంగా ముందుకు సాగాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కాంక్షిస్తున్నట్లు ఊకా విజయ్ కుమార్ లేఖలో పేర్కొన్నారు.

## గుత్తి వారి పల్లి పంచాయతీలో నోటీసులు జారీ



రేణిగుంట, సెప్టెంబరు 28 ప్రభాతవార్త: పరిసరాల పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణపై రేణిగుంట ఎంపీడీవో రవిచంద్ర ప్రత్యేక దృష్టి సారించారు. ఇళ్ల నుంచి మురుగు నీటిని రోడ్లపైకి వదిలి పారిశుద్ధ్యానికి విఘాతం కలిగించే వారిపై చర్యలకు ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు గుత్తివారిపల్లి పంచాయతీ కార్యదర్శి సోమవారం పలువురికి నోటీసులు జారీ చేశారు. గతంలో గ్రామంలో నీటి కాలుష్యం, డ్రైనేజీ నీరు తాగునీటి పైపుల్లో కలిసి నీటి కాలుష్యం వల్ల అతిసార వ్యాప్తి చెందిందన్న ఆరోపణలు వచ్చాయి. ఈ పరిస్థితుల్లో కొంతమంది అధికారులు సస్పెన్షన్ కు గురయ్యే పరిస్థితులు తలెత్తాయి. ల్యాబ్ రిపోర్ట్ లలో నీటి కాలుష్యం వల్ల అతిసార రాలేదని తెలియడంతో అధికారులకు షోకాస్ నోటీసులు ఇచ్చారు. ఇలాంటి పరిస్థితులు మరల పునరావృతం కాకుండా వర్షాకాలంలో మురుగు నీరు బావులు, భూగర్భ జలాల్లో కలిసే ప్రమాదం ఉన్నందున ముందస్తు అధికారులు చర్యలు చేపట్టారు.పారిశుద్ధంపై నిరక్ష్యంల్ చేస్తే దోమల వృద్ధి, నీటి కాలుష్యంతో వ్యాధుల ముప్పు పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు స్వచ్ఛత పాటిస్తేనే ఆరోగ్యకరమైన గ్రామాలను నిర్మించగలమని ఎంపీడీవో రవిచంద్ర తెలిపారు.

## ఇంకుడు గుంతలు తవ్వండి : కమిషనర్

తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త: నగరంలో ప్రతి ఒక్కరూ ఇంకుడు పరిసరాల్లో ఇంకుడుగుంతలు తవ్వుకోవడం వలన భూగర్భ జలమట్టం పెరిగి నీటి కొరత తగ్గుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ ప్రజలకు సూచించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక, డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 28 మంది వినతులు అందించగా, 20 మంది ఫోన్ ద్వారా కమిషనర్ కు సమస్యలు తెలిపారు. కాగా పద్మావతి పార్కును అభివృద్ధి చేయాలని, తెలుగుగంగ నీరు సక్రమంగా పంపిణీ చేయాలని, కె.టి.రోడ్డులోని మోర్ మార్కెట్ వద్ద యుడిఎస్ లీకేజీ అరికట్టాలని, సత్యానారాయణ పురం వద్ద ప్రజల నీటి సౌకర్యం కొరకు బోరు వేయించాలన్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీ లతో ఇబ్బందులు ఉన్నాయి పరిశీలించాలని, సప్తగిరి నగర్‌లోని గరుడాద్రి ఎంక్లేవ్‌లో పెంట్ హౌస్ అక్రమ నిర్మాణలపై చర్యలు చేపట్టాలని తెలిపారు. మారుతీ నగర్ జె.ఎస్.టవర్స్ అక్రమ నిర్మాణం చేసి లాడ్జి నిర్వహణపై చర్యలు చెపట్టాలని, టి.డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, అక్కారంపల్లి వద్ద రోడ్డుపై అక్రమంగా ఏర్పాటు చేసిన షెడ్ తొలగించాలని, లక్ష్మీపురం స్మశానంను శుభ్రం చేయించాలని, కెనడీ నగర్ సచివాలయంకు రోడ్డు ఏర్పాటు చేయాలని, శ్రీనివాస నగర్‌లో తెలుగు గంగ నీరు సక్రమంగా రాకపోవడంతో ట్యాంకుల నీరు కొనుగోలు చేసుకుంటున్నామన్నారు.